teenmaardesk@gmail.com
RNI no TELTEL/2021/86151

# తీన్మార్

నేటి వాస్తవాలు...
తెలుగు దిన పత్రిక

ములుగు | సంపుటి: 04 | సంచిక: 273 | చీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | పేజీలు : 8 | గురువారం 9 ఏప్రిల్ 2026 | వెల : 5-00

Published rom Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar, Nizamabad, Adilabad


## రైతులకు కేంద్రం తీపి కబురు



- ఎరువులపై రూ. 41,543 కోట్ల భారీ రాయితీ
- ఖరీఫ్ సీజన్ ఎరువుల సబ్సిడీకి గ్రీన్ సిగ్నల్
- అంతర్జాతీయ ధరలు పెరిగినా రైతులకు ఊరట

3

# జస్టిస్ ఘోష్ కమిషన్‌పై హైకోర్టు తీర్పు వాయిదా





## కేసీఆర్, హరీష్ రావు పిటిషన్లు.. 22న తుది తీర్పు
## జస్టిస్ ఘోష్ కమిషన్ చెల్లుబాటుపై ఉత్కంఠ



**హైదరాబాద్, ఏప్రిల్ 08 (తీన్మార్ న్యూస్):** కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో విచారణ జరిపిన జస్టిస్ ఘోష్ కమిషన్‌పై దాఖలైన పిటిషన్‌లపై తుది తీర్పు వాయిదా పడింది. మెగా ప్రాజెక్టులో భాగమైన మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల నిర్మాణం, నిర్వహణల్లో అవకతవకలపై విచారణ నిమిత్తం తెలంగాణ ప్రభుత్వం జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే. దీన్ని సవాలు చేస్తూ బీఆర్ఎస్ అధినేత - మిగతా2లో



## తెలంగాణ ఆర్టీసీ ఉద్యోగులకు గుడ్ న్యూస్

- సహజ మరణానికీ రూ. 10 లక్షల బీమా
- యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బంపర్ ఆఫర్
- ఆర్టీసీ సిబ్బందికి భారీ ఆర్థిక భరోసా.. ఏప్రిల్ 1 నుంచే అమలు

**తెలంగాణ బ్యూరో, ఏప్రిల్ 08 (తీన్మార్ న్యూస్):** తెలంగాణ ఆర్టీసీ ఉద్యోగులకు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా తీపి కబురు అందించింది. తమ బ్యాంకులో శాలరీ అకౌంట్ కలిగిన ఆర్టీసీ సిబ్బందికి - మిగతా2లో

## తెలంగాణ వైద్య భవన్ ప్రారంభం



- డాక్టర్ల దశాబ్దాల కల నెరవేర్చిన మంత్రి దామోదర
- రూ. 3000 కోట్లతో అత్యాధునికంగా ఉస్మానియా
- వైద్య రంగంలో భారీ నియామకాలు
- ఇప్పటికే 10,327 పోస్టుల భర్తీ పూర్తి

2

## ఏప్రిల్ 24 నుంచి స్కూళ్లకు సెలవులు



- 48 రోజుల పాటు సమ్మర్ హాలిడేస్
- జూన్ 12న బదులు రీఓపెన్
- తెలంగాణ విద్యాశాఖ కీలక ప్రకటన

**తెలంగాణ బ్యూరో, ఏప్రిల్ 08 (తీన్మార్ న్యూస్):** రాష్ట్రంలో రోజురోజుకూ పెరుగుతున్న భానుడి భగభగలను దృష్టిలో ఉంచుకుని విద్యార్థులకు ఊరటనిచ్చేలా తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ప్రస్తుత విద్యా సంవత్సరం (2025-26) ముగింపు మరియు వేసవి సెలవుల షెడ్యూల్‌ను విద్యాశాఖ అధికారికంగా ప్రకటించింది. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని ప్రభుత్వ, ఎయిడెడ్, ప్రైవేట్ పాఠశాలలకు ఏప్రిల్ 24వ తేదీ నుంచి వేసవి సెలవులు ప్రారంభం కానున్నాయి. ఏప్రిల్ 23వ తేదీని విద్యా సంవత్సరం చివరి పని దినంగా నిర్ణయించారు. ఈ ఏడాది మొత్తం 48 రోజుల పాటు వేసవి సెలవులు ఉండనున్నాయి. - మిగతా2లో

## హరీశ్ రావు పర్యటనకు హైకోర్టు గ్రీన్ సిగ్నల్



- ఎస్పీ ఆదేశాలను కొట్టివేసిన హైకోర్టు
- నేడే వనపర్తిలో హరీశ్ రావు సభ

2

## మెడికల్ కాలేజీలకు కాళోజీ వర్సిటీ వార్నింగ్



- అదనపు ఫీజులు వసూలు చేస్తే చర్యలు తప్పవు
- ఎంబీబీఎస్, బీడీఎస్ ఫీజులపై స్పష్టత
- 4.5 ఏళ్లకే ఫీజు పరిమితం చేయాలి

**హైదరాబాద్, ఏప్రిల్ 08 (తీన్మార్ న్యూస్):** తెలంగాణలోని ప్రైవేట్ మెడికల్, డెంటల్ కాలేజీల్లో అక్రమ ఫీజుల వసూళ్లపై కాళోజీ నారాయణరావు ఆరోగ్య విజ్ఞాన విశ్వవిద్యాలయం కఠిన హెచ్చరిక జారీ చేసింది. ఎంబీబీఎస్, బీడీఎస్ కోర్సుల మొత్తం ఫీజును నాలుగున్నర సంవత్సరాలకే పరిమితం చేయాలని యూనివర్సిటీ స్పష్టం చేసింది. ఐదేళ్లుగా వసూలు చేస్తున్నట్లు భావించి అదనపు ఫీజులు - మిగతా2లో



## చిన్నారుల మెదడు అభివృద్ధిపై ఫోకస్

- దేశవ్యాప్తంగా 8వ పోషణ్ పఖ్వాడా ప్రారంభం
- బలమైన భారత్‌కు సంపూర్ణ పోషణే పునాది: ప్రధాని నరేంద్ర మోదీ

2

# శకుని మామ మాటలు నమ్మొద్దు



### నాదర్‌గుల్ భూముల బాగోతం బీఆర్ఎస్‌దే

- హరీష్ రావుపై మంత్రి పొంగులేటి ధ్వజం.. ప్రతిపక్షాలపై పొంగులేటి నిప్పులు
- అబద్ధాల రావు, డ్రామాల రావు అంటూ ఘాటు విమర్శలు
- గూగుల్ మ్యాప్స్ సాక్ష్యాలను బయటపెట్టిన మంత్రి



**హైదరాబాద్, ఏప్రిల్ 08 (తీన్మార్ న్యూస్)** తెలంగాణ రాజకీయాల్లో అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్ మధ్య మాటల యుద్ధం ముదిరింది. ముఖ్యంగా నాదర్‌గుల్ భూముల వ్యవహారం, మంత్రులపై వస్తున్న ఆరోపణలపై మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ప్రతిపక్ష నేతలను 'అబద్ధాల రావు', 'డ్రామాల రావు' అని సంబోధిస్తూ, వారు చేస్తున్న విమర్శలను అసత్యాల పుట్టగా అభివర్ణించారు. దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల్లో జరుగుతున్న ఎన్నికల్లో తమ పార్టీ విజయం ఖాయమని పేర్కొన్న ఆయన, కేరళలో యుడిఎఫ్ కూటమి అద్భుతమైన మెజార్టీతో అధికారంలోకి రాబోతోందని ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణలో అమలవుతున్న సంక్షేమ పథకాలను కేరళ ప్రజలకు వివరించామని, అక్కడ కూడా ప్రజా ప్రభుత్వానికి విశేష ఆదరణ లభిస్తోందని ఆయన తెలిపారు. నాదర్‌గుల్ గ్రామంలోని సర్వే నంబర్ 613లో గల 370 ఎకరాల - మిగతా2లో

## ఇరాన్‌లోని భారతీయులకు హై అలర్ట్


EMBASSY OF INDIA
TEHRAN
ADVISORY
08 April 2026

In continuation of the advisory of 07 April 2026, and in light of recent developments, Indian nationals still in Iran are strongly advised to expeditiously exit Iran, in coordination with the Embassy and using the routes suggested by the Embassy.

2. It is again reiterated that there should be no attempt to approach any international land border without prior consultation and coordination with the Embassy.

3. The Embassy's emergency numbers are below.

Mobile Numbers:
+989128109115; +989128109109;
+989128109102; +989932179359

Email: cons.tehran@mea.gov.in

***



- వెంటనే దేశం విడిచి రావాలని కేంద్రం ఆదేశం
- మధ్యప్రాచ్యంలో ముదురుతున్న ఉద్రిక్తతలు
- భారత రాయబార కార్యాలయం కీలక అడ్వైజరీ

2

## చిన్నారుల మెదడు అభివృద్ధిపై ఫోకస్

న్యూ ఢిల్లీ, ఏప్రిల్ 08 (తీన్మార్ న్యూస్): మహిళా, శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖ నేటి నుంచి దేశవ్యాప్తంగా 8వ పోషణ్ పఖ్వాడా -- 2026ను నిర్వహించనుంది. పోషణ ప్రాముఖ్యతను నొక్కిచెబుతూ, మంచి పోషణ ఉన్న బిడ్డే బలమైన దేశానికి పునాది అని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఉద్ఘాటించారు. పోషణ్ అభియాన్ కేవలం ప్రభుత్వ కార్యక్రమం మాత్రమే కాదని, ప్రతి తల్లికి, బిడ్డకు సంపూర్ణ పోషణను అందించే ప్రజా ఉద్యమం అని ఆయన అన్నారు. పోషణ పక్షోత్సవం యొక్క ఇతివృత్తం జీవితంలోని మొదటి ఆరు సంవత్సరాలలో మెదడు అభివృద్ధిని గరిష్ఠ స్థాయికి చేర్చడం. మెదడు అభివృద్ధికి, శారీరక ఎదుగుదలకు మరియు సంపూర్ణ శ్రేయస్సుకు బాల్యం, ముఖ్యంగా మొదటి వెయ్యి రోజులు చాలా కీలకమైనవని ఇది గుర్తిస్తుంది. శాస్త్రీయ ఆధారాల ప్రకారం, మెదడు అభివృద్ధిలో 85 శాతానికి పైగా ఆరేళ్ల వయస్సు నాటికే జరుగుతుంది. ఇది సరైన పోషణ, బాధ్యతాయుతమైన సంరక్షణ మరియు చిన్న వయసులోనే నేర్చుకోవడం యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెబుతోంది. పఖ్వాడా సందర్భంగా, తల్లులు, సంరక్షకులు, కుటుంబాలు, సామాజిక సంస్థలు మరియు స్థానిక సంస్థల భాగస్వామ్యంతో రాష్ట్రాలు మరియు కేంద్రపాలిత ప్రాంతాల వ్యాప్తంగా అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా కార్యక్రమాలు నిర్వహించబడతాయి. వీటిలో పోషణ పంచాయతీలు, అవగాహన సదస్సులు, ప్రారంభ ఉద్దీపన కార్యకలాపాలు, ఆట ఆధారిత అభ్యాస కార్యక్రమాలు, ఆరోగ్యకరమైన జీవనశైలిని ప్రోత్సహించే మరియు చిన్నపిల్లలలో స్క్రీన్ సమయాన్ని తగ్గించే ప్రచారాలు ఉంటాయి.

## రైతులకు కేంద్రం తీపి కబురు

న్యూ ఢిల్లీ, ఏప్రిల్ 08 (తీన్మార్ న్యూస్):



దేశంలోని రైతులకు కేంద్ర ప్రభుత్వం తీపి కబురు చెప్పింది. అంతర్జాతీయ మార్కెట్‌లో ఎరువుల ధరలు పెరిగినా ఆ భారం రైతులపై పడకుండా కేంద్రమే భరించేలా కీలక నిర్ణయం తీసుకుంది. ఖరీఫ్ సీజన్ లో పీ అండ్ కే ఎరువుల రాయితీకి కేంద్ర కేబినెట్ ఆమోద ముద్రవేసింది. బుధవారం ఢిల్లీలో ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలో సెంట్రల్ కెబినెట్ సమావేశం జరింగింది. ఈ సందర్భంగా పలు కీలక అంశాలపై చర్చించిన మంత్రిమండలి నిర్ణయాలు తీసుకుంది. కేబినెట్ నిర్ణయాలను మంత్రి అశ్వనీకుమార్ వైష్ణవ్ మీడియాకు వెల్లడిస్తూ పీ అండ్ కే ఎరువులకు రూ. 41,543 కోట్ల రాయితీకి కేబినెట్ ఆమోద ముద్రవేసిందని పేర్కొన్నారు. అలాగే రూ. 13 వేల కోట్లతోయ జపుర మెట్రో ప్రాజెక్టు రెండో దశకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు వెల్లడించారు.

**రాజస్థాన్‌లో భారీ రిఫైనరీ:**

భారతదేశ ఇంధన రంగంలో మరో కీలక మైలురాయిగా నిలవనున్న రాజస్థాన్ రిఫైనరీ ప్రాజెక్టుపై కేంద్ర కేబినెట్ కీలక నిర్ణయాలు తీసుకుంది. బుధవారం జరిగిన కేబినెట్ సమావేశం అనంతరం కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ మీడియాకు వివరాలు వెల్లడించారు. హెచ్‌పీసీఎల్ రాజస్థాన్ రిఫైనరీ లిమిటెడ్ ప్రాజెక్టుకు సంబంధించిన ఈక్విటీ భాగస్వామ్యం మరియు ప్రాజెక్టు వ్యయ సవరణలపై స్పష్టతనిచ్చారు. ఈ రిఫైనరీలో వాణిజ్య కార్యకలాపాలు జూలై 2026 నుండి కార్యాకలాపాలు ప్రారంభించబోతున్నట్లు మంత్రి వెల్లడించారు. ఇప్పటికే భారత్ ప్రపంచంలోనే నాలుగో అతిపెద్ద రిఫైనర్‌గా అవతరించిందని మన ప్రస్తుత రిఫైనింగ్ సామర్థ్యం ఏడాదికి 258 మిలియన్ మెట్రిక్ టన్నులుగా ఉందని పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టు ద్వారా అదనంగా మరో 9 మిలియన్ మెట్రిక్ టన్నుల సామర్థ్యం పేరుగుతుందని పేర్కొన్నారు.

## ఇరాన్‌లోని భారతీయులకు హై అలర్ట్

న్యూ ఢిల్లీ, ఏప్రిల్ 08 (తీన్మార్ న్యూస్):

ఆ దేశం నుంచి వెంటనే బయటపడాలని భారత పౌరులకు సూచించింది. ఈ మేరకు ఇరాన్‌లోని భారత రాయబార కార్యాలయం 'ఎక్స్' వేదికగా పోస్టును పంచుకుంది. మధ్యప్రాచ్యంలో ఉద్రికత్తలు సర్దుమణుగుతున్నాయి. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తాజాగా రెండు వారాల కాల్పుల విరమణ ప్రకటించారు. శాశ్వత పరిష్కరం కోసం చర్చలు జరుగుతున్నాయి. మరోవైపు కాల్పుల విరమణపై తమకు ఎలాంటి సంబంధం లేదని ఇజ్రాయెల్ చెబుతోంది. ఈ నేపథ్యంలో ఇరాన్ భారతీయుల రక్షణ కోసం కేంద్ర ప్రభుత్వం కీలక అడుగులు వేస్తోంది. తాజా పరిణామాలను దృష్టిలో ఉంచుకుని ఇరాన్‌లోని భారత రాయబార కార్యాలయం బుధవారం మరో కొత్త అడ్వైజరీని జారీ చేసింది. అక్కడ ఇంకా మిగిలి ఉన్న భారతీయ పౌరులు వీలైనంత త్వరగా దేశాన్ని వీడాలని రాయబార కార్యాలయం సూచించింది. ఏప్రిల్ 7న ఇచ్చిన 'స్టే అట్ హోమ్' హెచ్చరికల కొనసాగింపుగా ఈ తాజా ప్రకటన వెలువడింది. ముఖ్యంగా ఎవరూ కూడా ముందస్తు సమాచారం లేకుండా అంతర్జాతీయ సరిహద్దుల వైపు వెళ్లకూడదని, కేవలం ఎంబసీ సూచించిన మార్గాల్లోనే ప్రయాణించాలని అధికారులు కఠిన ఆదేశాలు జారీ చేశారు. అత్యవసర పరిస్థితుల్లో సమన్వయం కోసం ప్రత్యేక హెల్ప్‌లైన్ నంబర్లను కూడా అందుబాటులోకి తెచ్చారు. ఈ మేరకు రాయబార కార్యాలయం అత్యవసర సమయంలో సంప్రదించేందుకు ఫోన్ నెంబర్లను ఇచ్చింది. ౦989128109115; ౦989128109109; ౦989128109102; ౦989932179359, మెయిల్ ఐడి – cons.tehran@mea.gov.inను షేర్ చేసింది.

## తెలంగాణ వైద్య భవన్ ప్రారంభం

హైదరాబాద్, ఏప్రిల్ 08 (తీన్మార్ న్యూస్):

ప్రభుత్వ డాక్టర్లు ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నారని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు. బుధవారం కోఠిలోని తెలంగాణ ప్రభుత్వ వైద్యుల సంఘం తెలంగాణ వైద్య భవన్ ను రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ హాజరై వైద్య భవన్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ వైద్యులు కోవిడ్ వంటి కష్ట సమయంలో వారు అందించిన సేవలు మరువలేనివి అన్నారు. ప్రజలకు సేవలు అందించే ప్రభుత్వ డాక్టర్లకు అవసరమైన సేవలను ప్రభుత్వం అందిస్తోంది అని తెలిపారు. తెలంగాణ వైద్య విధాన పరిషత్‌ను డైరెక్టరేట్ ఆఫ్ సెకండరీ హెల్త్ కేర్‌గా మార్చాలని, ఉస్మానియా హాస్పిటల్‌కు నూతన భవనాన్ని నిర్మించాలని దశాబ్దాలుగా డాక్టర్లు అకాంక్షించారు అని, వారి ఈ దశాబ్దాల ఆకాంక్షను నెరవేరుస్తూ తెలంగాణ వైద్య విధాన పరిషత్‌ను డైరెక్టరేట్ ఆఫ్ సెకండరీ హెల్త్ కేర్‌గా మార్చాం అన్నారు. గోషామహల్‌లో 26 ఎకరాల్లో సుమారు రూ,3000 కోట్లతో అత్యాధునిక ఉస్మానియా ఆసుపత్రి నిర్మాణం చేపట్టాం అన్నారు. ఇది రాష్ట్ర ఆరోగ్య రంగంలో మరో మైలురాయి అవుతుంది అన్నారు. గత రెండు సంవత్సరాల్లో ఆరోగ్య శాఖలో 10,327 నియామకాలు పూర్తి చేశాం. మరో 6,000 పైగా పోస్టుల భర్తీ ప్రక్రియ కొనసాగుతోంది అన్నారు. ఇటీవలే 174 అసిస్టెంట్ ప్రొఫెసర్లు, 692 సివిల్ అసిస్టెంట్ సర్జన్ స్పెషలిస్టులకు అపాయింట్‌మెంట్ ఆర్డర్లు ఇచ్చాం అన్నారు. భవిష్యత్తులో డాక్టర్లకు మరిన్ని ఉద్యోగ అవకాశాలు కల్పిస్తాం అని చెప్పారు. డీపీహెచ్, టీవీవీపీలో పనిచేస్తున్న స్పెషలిస్టులకు అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులకు అవకాశాలు కల్పించాం అన్నారు.

**తెలంగాణ వైద్య భవన్ ప్రారంభం.**

జూనియర్ డాక్టర్ల స్టైపెండ్, సీనియర్ రెసిడెంట్ల గౌరవ వేతనాలు 15% పెంచాం అన్నారు. ట్రాన్స్‌ఫర్లు పారదర్శకంగా చేశాం. కౌన్సెలింగ్ ద్వారా పోస్టింగ్స్ ఇస్తూ డాక్టర్లకు తమకు నచ్చిన పోస్టింగ్ ఎంపిక చేసుకునే అవకాశం కల్పించాం అని తెలిపారు మీకు. కానీ, ప్రతి ఒక్కరూ హైదరాబాద్‌లోనే పోస్టింగ్ కావాలంటే ఎలా ఇవ్వగలం? ట్రాన్స్‌ఫర్లు, డిప్యుటేషన్లు అంటూ వైద్య సేవలకు ఆటంకం కలిగించకండి అని చెప్పారు. హెచ్‌ఆర్, ఇన్‌ఫ్రా, ఎక్విప్‌మెంట్, డ్రగ్స్, డయాగ్నస్టిక్స్ వంటివన్నీ మేము సమకూర్చినా అంతిమంగా వైద్య సేవలు అందించాల్సింది మీరే అన్నారు. జిల్లాల్లో ఉన్న ప్రజలకు కూడా మెరుగైన వైద్య సేవలు అందించేందుకు అందరం కలిసి కృషి చేద్దాం అన్నారు. డాక్టర్ల జెన్యూన్ డిమాండ్లు అన్నీ మేము సానుకూలంగా పరిష్కరిస్తాం అన్నారు. మీరు ప్రజలకు సేవలు అందించడానికి సహకరించాలని మా విజ్ఞప్తి అన్నారు.

## జస్టిస్ ఘోష్ కమిషన్‌పై "హైకోర్టు తీర్పు వాయిదా"

-మొదటిపేజీ తరువాయి

మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రి టి.హరీశ్‌రావు, ఐఏఎస్ అధికారిణి స్మితా సభర్వాల్, ఐఏఎస్ మాజీ అధికారి ఎస్.కె.జోషిలు విడివిడిగా పిటిషన్లు దాఖలు చేశారు. వీటిపై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అపరేశ్‌కుమార్ సింగ్, జస్టిస్ జి.ఎం.మొహియుద్దీన్‌లతో కూడిన ధర్మాసనం సుదీర్ఘ విచారణ చేపట్టి మార్చి 12న తీర్పు వాయిదా వేసింది. ఇవాళ తుది తీర్పు వెల్లడించాల్సి ఉంది. అయితే బుధవారం విచారణ జరగ్గా తీర్పును ఈ నెల 22వ తేదీకి వాయిదా వేసింది ధర్మాసనం. కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో అవకతవకలు జరిగాయంటూ జస్టిస్ పి.సి.ఘోష్ కమిషన్‌ను నియమిస్తూ తెలంగాణ ప్రభుత్వం 2024 మార్చి 14న జీవో 6ను జారీ చేసింది. కమిషన్ చేపట్టిన విచారణ ప్రక్రియలో ఉల్లంఘనలు జరిగాయని, అభియోగాలు మోపే ముందు తమ వాదనను పరిగణనలోకి తీసుకోలేదని పిటిషనర్లు పేర్కొన్నారు. విస్తృత ప్రజాప్రయోజనాల దృష్ట్యా కమిషన్ వేశామంటూ మరొకరి పరువు ప్రతిష్ఠలు దెబ్బతీయడం సరికాదన్నారు. మరోవైపు ప్రభుత్వం తరపు న్యాయవాదులు వాదనలు వినిపిస్తూ ప్రజాప్రయోజనాలను పరిగణనలోకి తీసుకుని కమిషన్ వేసినట్లు తెలిపారు. జస్టిస్ ఘోష్ కమిషన్ నివేదిక రికార్డుల ఆధారంగానే ఇచ్చిందన్నారు. ఇందులో భాగంగా పిటిషనర్లతోపాటు పలువురికి నోటీసులు ఇచ్చి విచారణ చేపట్టిందని కాబట్టి పిటిషన్‌లను కొట్టివేయాలని కోరారు.

## శకుని మామ మాటలు నమ్మొద్దు

-మొదటిపేజీ తరువాయి

భూమిపై ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణలను సాక్ష్యాధారాలతో తిప్పికొట్టిన మంత్రి, ఈ భూమి బాగోతం మొత్తం గత బీఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలోనే జరిగిందని స్పష్టం చేశారు. 2014లోనే మూడు సంస్థలకు ఈ భూమిని రిజిస్ట్రేషన్ చేయడమే కాకుండా, 2016లో మ్యుటేషన్ పూర్తి చేసింది కూడా గత దొరల పాలనేనని ఆయన గుర్తు చేశారు. గూగుల్ మ్యాప్స్ సాక్ష్యాలను బయటపెడుతూ, 2021 వరకు ఖాళీగా ఉన్న ఈ భూమిలో 2022 నాటికి రోడ్లు నిర్మించి, రేకుల షెడ్లు వేయించింది బీఆర్‌ఎస్ నాయకులేనని మండిపడ్డారు. ఈ భూమి విషయంలో గత ప్రభుత్వం కోర్టులో కౌంటర్ వేయకుండా నిర్లక్ష్యం వహించిందని, కానీ తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 2025 మార్చి 15న ప్రభుత్వ పక్షాన గట్టిగా కౌంటర్ దాఖలు చేసిందని వెల్లడించారు. తమ పార్టీ మంత్రులపై బురద జల్లడం ద్వారా తమ కుటుంబ ఆస్తుల పెంపు, పంపకాల చర్చను పక్కదారి పట్టించాలని ప్రతిపక్ష నాయకులు ప్రయత్నిస్తున్నారని పొంగులేటి ఆరోపించారు. గత పదేళ్లలో వారి ఆస్తులు ఎంత మేర పెరిగాయో ప్రజల్లో చర్చ జరుగుతుందనే భయంతోనే 'శకుని మామ' (హరీష్ రావు) వంటి వారు అసత్యాలు ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. ముఖ్యంగా భట్టి విక్రమార్క, ఉత్తమ్ కుమార్ రెడ్డి వంటి క్లీన్ ఇమేజ్ ఉన్న నేతలపై బియ్యం స్కామ్ అంటూ తప్పుడు నిందలు వేస్తున్నారని, సన్న బియ్యం పథకానికి వస్తున్న ప్రజాదరణను వారు తట్టుకోలేకపోతున్నారని ఎద్దేవా చేశారు. అసెంబ్లీలో ఏదైనా కమిటీ వేయడానికి ముఖ్యమంత్రి సిద్ధమని ప్రకటించినప్పుడు సమాధానం చెప్పలేక తోక ముడిచి పారిపోయిన వారు, ఇప్పుడు బయట డ్రామాలు ఆడుతున్నారని మంత్రి పొంగులేటి ఎద్దేవా చేశారు.

## తెలంగాణ ఆర్టీసీ ఉద్యోగులకు గుడ్ న్యూస్

-మొదటిపేజీ తరువాయి

సామాజిక భద్రతను మరింత పెంచుతూ కీలక నిర్ణయం తీసుకుంది. ఇప్పటివరకు కేవలం ప్రమాదవశాత్తూ జరిగే మరణాలకు మాత్రమే వర్తిస్తున్న బీమా సౌకర్యాన్ని, ఇప్పుడు సహజ మరణాలకు కూడా వర్తింపజేస్తున్నట్లు ప్రకటించింది. యూనియన్ బ్యాంక్‌లో శాలరీ అకౌంట్ కలిగి ఉన్న ఉద్యోగి సహజంగా మరణించినా, వారి కుటుంబానికి రూ. 10 లక్షల ఉచిత బీమా సొమ్ము అందుతుంది. ఏప్రిల్ 1 నుండి అమలు: ఈ నూతన నిబంధన 2026, ఏప్రిల్ 1వ తేదీ నుండి అమల్లోకి వచ్చింది. ఈ సౌకర్యం కోసం ఉద్యోగులు రూపాయి కూడా ప్రీమియం చెల్లించాల్సిన అవసరం లేదు. ఇది పూర్తిగా బ్యాంకే భరిస్తుంది. గతంలో ఉన్న రూ. 1 కోటి ప్రమాద బీమా సౌకర్యం యథాతథంగా కొనసాగుతూనే, ఈ సహజ మరణ బీమా అదనంగా చేరింది. దాదాపు 38వేలపైగా ఆర్టీసీ ఉద్యోగుల కుటుంబాలకు ఆర్థిక భరోసా లభించనుంది.

## ఏప్రిల్ 24 నుంచి స్కూళ్లకు సెలవులు

-మొదటిపేజీ తరువాయి

తిరిగి జూన్ 12, 2026 నుంచి నూతన విద్యా సంవత్సరం (2026–27) ప్రారంభమవుతుందని ప్రభుత్వం స్పష్టం చేసింది. పరీక్షల విషయానికొస్తే.. ఏప్రిల్ 16తో పదో తరగతి పబ్లిక్ పరీక్షలు ముగియనున్నాయి. ఈ నెల నాలుగో వారం నాటికి ఒకటి నుంచి తొమ్మిదో తరగతి విద్యార్థులకు వార్షిక పరీక్షలు పూర్తి చేయనున్నారు. ఏప్రిల్ 23న పాఠశాలల్లో పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ నిర్వహించి, విద్యార్థుల ప్రోగ్రెస్ కార్డులను అందజేయాలని ఆదేశాలు జారీ అయ్యాయి. ఇప్పటికే ఇంటర్ మూల్యాంకన ప్రక్రియ పూర్తి కావడంతో, ఏప్రిల్ మూడో వారంలో ఇంటర్మీడియట్ ఫలితాలను వెల్లడించేందుకు అధికారులు కసరత్తు చేస్తున్నారు.

## హరీశ్ రావు పర్యటనకు హైకోర్టు గ్రీన్ సిగ్నల్

హైదరాబాద్, ఏప్రిల్ 08 (తీన్మార్ న్యూస్):

బీఆర్‌ఎస్ కీలక నేత, మాజీ మంత్రి హరీశ్ రావు వనపర్తి పర్యటనకు తెలంగాణ హైకోర్టు అనుమతి మంజూరు చేసింది. ఈ పర్యటనకు అనుమతి నిరాకరిస్తూ జిల్లా ఎస్పీ ఇచ్చిన ఆదేశాలను కోర్టు కొట్టివేసింది. నేడు నియోజకవర్గంలో హరీశ్ రావు సభ నిర్వహించుకోవచ్చని స్పష్టం చేసింది. వనపర్తి జిల్లాలోని గొల్లపల్లి రిజర్వాయర్ నిర్మాణానికి వ్యతిరేకంగా గత కొంతకాలంగా రైతులు ఆందోళనలు చేస్తున్నారు. నిర్వాసిత రైతులకు సంఘీభావం తెలిపేందుకు, వారి సమస్యలపై పోరాడేందుకు హరీశ్ రావు రేపు వనపర్తి వెళ్లాలని నిర్ణయించుకున్నారు. దీనికోసం ముందుగా అనుమతులు తీసుకున్నప్పటికీ, చివరి నిమిషంలో శాంతి భద్రతల సమస్య తలెత్తే అవకాశం ఉందంటూ జిల్లా ఎస్పీ ఆ అనుమతులను రద్దు చేశారు.

**కోర్టును ఆశ్రయించిన హరీశ్ రావు**

పోలీసుల నిర్ణయాన్ని సవాల్ చేస్తూ హరీశ్ రావు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ప్రజాస్వామ్యంలో నిరసన తెలిపే హక్కును కాలరాయడం సరికాదని ఆయన తరపు న్యాయవాదులు వాదించారు. వాదనలు విన్న హైకోర్టు పోలీసుల అభ్యంతరాలను తోసిపుచ్చుతూ సభ నిర్వహణకు అనుమతి ఇచ్చింది. అయితే, నిబంధనల ప్రకారం శాంతియుతంగా సభ నిర్వహించుకోవాలని సూచించింది.

## రాష్ట్రానికి మరో భారీ పెట్టుబడి..?

**సీఎం రేవంత్ రెడ్డితో టాటా లాక్‌హీడ్ మార్టిన్ ఎండీ భేటీ**

**తెలంగాణలో కొత్త పెట్టుబడులపై చర్చలు**

హైదరాబాద్, ఏప్రిల్ 08 (తీన్మార్ న్యూస్):



తెలంగాణ రాష్ట్రంలో పారిశ్రామిక రంగం మరో కీలక ముందడుగు వేసింది. ప్రపంచ ప్రఖ్యాత ఏరోస్పేస్ దిగ్గజం టాటా లాక్‌హీడ్ మార్టిన్ ఏరోస్ట్రక్చర్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ టిమ్ రైఫిల్ బుధవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో తమ సంస్థ కార్యకలాపాల విస్తరణ మరియు నూతన పెట్టుబడులపై కీలక చర్చలు జరిపారు. లాక్‌హీడ్ మార్టిన్ సంస్థ భారతదేశంలో జ130జీ సూపర్ హెర్క్యులస్ ఫైనల్ అసెంబ్లీ లైన్‌ను ఏర్పాటు చేయబోతోంది. అంతర్జాతీయ అవసరాల కోసం భారతదేశంలోని టీఏఎస్ఎల్ లో ఫ్–16 వింగ్స్ ను ఉత్పత్తి చేసేందుకు టీఏఎస్ఎల్ తో లాక్‌హీడ్ మార్టిన్ ఒప్పందం కుదుర్చుకుంది. ఈ క్రమంలో తెలంగాణలోనూ పెట్టుబడులకు ఆసక్తిగా ఉన్నట్లు టిమ్ రైఫిల్ ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువచ్చారు.


# గచ్చిబౌలి ప్రయాణికులకు అలర్ట్

**ట్రిపుల్ ఐటీ జంక్షన్ వద్ద ఏడాది పాటు ట్రాఫిక్ ఆంక్షలు**

**ఫ్లైఓవర్ పనుల కోసం కీలక నిర్ణయం**

**సైబరాబాద్ పోలీసుల ప్రకటన**

హైదరాబాద్, ఏప్రిల్ 08 (తీన్మార్ న్యూస్):




హైదరాబాద్ లోని గచ్చిబౌలి ట్రిపుల్ ఐటీ జంక్షన్ దగ్గర మల్టీ లెవెల్ ఫ్లైఓవర్, అండర్ పాస్ పనులు జరుగుతున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో ట్రిపుల్ ఐటీ జంక్షన్ దగ్గర ట్రాఫిక్ ఆంక్షలు విధించారు పోలీసులు. బుధవారం నుంచి సుమారు ఏడాది పాటు ఈ మార్పు తప్పదని పేర్కొన్నారు పోలీసులు. ఉదయం 8 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు వివిధ మార్గాల్లో ట్రాఫిక్ డైవర్షన్స్ అమల్లో ఉన్నట్లు ఒక ప్రకటనలో తెలిపారు సైబరాబాద్ పోలీసులు.

**ట్రాఫిక్ డైవర్షన్స్**

గచ్చిబౌలి జంక్షన్ నుండి లింగంపల్లి వైపు వచ్చే ట్రాఫిక్‌ను xxx౹ జంక్షన్ దగ్గర నుంచి విప్రో జంక్షన్ రైట్ టర్న్ – గౌలిదొడ్డి గోపన్‌పల్లి జంక్షన్ – నల్లగండ్ల లింగంపల్లి వైపు మళ్లించబడుతుంది. గోపన్‌పల్లి తండా గౌలిదొడ్డి, క్యూ-సిటీ, కోకాపేట్ నుండి xxx౹ జంక్షన్ వైపు వచ్చే ట్రాఫిక్‌ను విప్రో జంక్షన్ దగ్గర నానక్‌రామ్‌గూడ రోటరీ–2 లెఫ్ట్ టర్న్ – ౯== వైపుగా – గచ్చిబౌలి జంక్షన్ వైపు మళ్లించబడుతుంది. లింగంపల్లి నుండి గచ్చిబౌలి జంక్షన్ వైపు వచ్చే ట్రాఫిక్‌ను ఎస్ఎంఆర్ /హెచ్సీయూ బస్ డిపో జంక్షన్ దగ్గర మజీద్‌బండ శ్రీరామ్‌నగర్ – బొటానికల్ జంక్షన్ రైట్ టర్న్ – ఉడిపి హోటల్ – యూ–టర్న్ జెడ్పిపీహెచ్ఎస్ గచ్చిబౌలి జంక్షన్ వైపు మళ్లించబడుతుందని తెలిపారు పోలీసులు. ఈ డైవర్షన్స్ ఉదయం 8 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు అమల్లో ఉంటాయని ఆఫీసులకు వెళ్లేవారు డైవర్షన్స్ దృష్టిలో ఉంచుకొని తగినట్టుగా ప్లాన్ చేసుకోవాలని సూచించారు పోలీసులు. సుమారు ఏడాది పాటు ఈ మార్పులు ఉంటాయని ప్రజలు సహకరించాలని కోరుతున్నారు పోలీసులు.

## మెడికల్ కాలేజీలకు కాళోజీ వర్సిటీ వార్నింగ్

-మొదటిపేజీ తరువాయి

వసూలు చేస్తే చర్యలు తప్పవని హెచ్చిరంచింది. కోర్సు వ్యవధి 4.5 సంవత్సరాలే అయినప్పటికీ, విద్యార్థులపై భారం తగ్గించే ఉద్దేశంతో ఫీజును ఐదు విడతలుగా మాత్రమే వసూలు చేయాలని యూనివర్సిటీ సూచించింది. అయితే, దీనిని తప్పుగా అర్థం చేసుకుని ఐదు సంవత్సరాల ఫీజు పేరుతో అదనపు మొత్తాలు వసూలు చేస్తున్నారని, ఇది సరైంది కాదని యూనివర్సిటీ విడుదల చేసిన ప్రకటనలో పేర్కొంది. అలాగే, ఫెయిల్ అయిన లేదా డిటైన్ అయిన విద్యార్థుల నుంచి అదనపు ఫీజులు వసూలు చేయడం, ముందస్తుగా మొత్తం ఫీజులు తీసుకోవడం కూడా నిషేధమని స్పష్టం చేసింది. ఈ మేరకు విద్యార్థులు, తల్లిదండ్రుల నుంచి అనేక ఫిర్యాదులు అందడంతో యూనివర్సిటీ ఈమేరకు ఆదేశాలు జారీ చేసింది. ముఖ్యంగా మేనేజ్‌మెంట్ కోటా విద్యార్థుల నుంచి ఐదు సంవత్సరాల ఫీజులు వసూలు చేస్తున్నట్లు ఆరోపణలు వచ్చినట్లు తెలిపింది. ప్రభుత్వం నిర్ణయించిన మార్గదర్శకాలను ఉల్లంఘించిన కాలేజీలపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది. అవసరమైతే అనుబంధాన్ని రద్దు చేసే అవకాశముందని పేర్కొంది. ఇక తెలంగాణ ప్రవేశాలు -- ఫీజుల నియంత్రణ కమిటీ నిర్ణయించిన ఫీజు నిర్మాణం ప్రకారం 9 సెమిస్టర్ల కోర్సుకు 2023–2026 కాలానికి ఫీజులను ఐదు సమాన విడతలుగా విభజించారు. ఉదాహరణకు సంవత్సరానికి రూ.14.50 లక్షల ఫీజు ఉంటే, మొత్తం కోర్సు ఫీజు రూ.65.25 లక్షలుగా అంటే నాలుగున్నర సంవత్సరాలకు నిర్ణయించారు. దీన్ని ఐదు విడతలుగా విభజించి ప్రతి ఏడాది రూ.13.05 లక్షల చొప్పున మాత్రమే వసూలు చేయాలని కాళోజీ నారాయణరావు ఆరోగ్య విజ్ఞాన విశ్వవిద్యాలయం ఉత్తర్వులు జారీ చేసింది.

## తెలంగాణలో కొత్త ఎయిర్‌పోర్టులు




**మామునూరు ఎయిర్‌పోర్ట్‌కు 3 నెలల్లో శంకుస్థాపన**

**ఆదిలాబాద్‌లో భారీ ఎయిర్‌పోర్ట్**

**కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు కీలక ప్రకటన**

తెలంగాణ బ్యూరో, ఏప్రిల్ 08 (తీన్మార్ న్యూస్):

తెలంగాణలోని ఎయిర్ పోర్టులపై అన్ని డిమాండ్లు పరిశీలిస్తున్నామని కేంద్ర పౌరవిమానయానశాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు అన్నారు. ఫీజబులిటీ ఉన్న చోట ఎయిర్ పోర్టుల నిర్మాణానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు. వరంగల్ ప్రజల చిరకాల స్వప్నం మామునూరు ఎయిర్పోర్ట్ కు 3 నెలల్లో శంకుస్థాపనకు ఏర్పాట్లు చేస్తున్నామని ఆదిలాబాద్, కొత్తగూడెం ఎయిర్ పోర్టు ప్రతిపాదనలనూ పరిశీలిస్తున్నట్లు చెప్పారు. బుధవారం మీడియాతో మాట్లాడిన ఆయన ఆదిలాబాద్ లో పెద్ద ఎయిర్ పోర్టు నిర్మించాలని కేంద్రం భావిస్తోందని సైనిక, పౌరుల అవసరాలకు అనుగుణంగా ఆదిలాబాద్ ఎయిర్ పోర్టు నిర్మించబోతున్నట్లు చెప్పారు. ఇందుకోసం సివిల్ ఏవియేషన్?తో కలిసి పని చేసేందుకు సిద్ధంగా ఉన్నామని రక్షణశాఖ సైతం చెప్పిందని వెల్లడించారు. ఈ నెల 17న ఆదిలాబాద్ భూముల పరిశీలనకు అధికారులు వెళ్తారని, రక్షణ శాఖ అధికారులు క్షేత్రస్థాయి పరిశీలన చేశాక నిర్ణయం తీసుకుంటారన్నారు. ఆదిలాబాద్ లో రక్షణ శాఖకు 360 ఎకరాలు ఉందని, ఇక్కడ రాష్ట్ర ప్రభుత్వం 450 ఎకరాలు ఇవ్వాల్సి ఉంటుందన్నారు. ఎయిర్ పోర్టు ఏర్పాటుకు కావాల్సిన అనుకూలతు ఆదిలాబాద్ లో ఉన్నాయని చెప్పారు. పెద్దపల్లి జిల్లా అంతర్గాం వద్ద ఎయిర్ పోర్టును రాష్ట్రప్రభుత్వం ప్రతిపాదించింది. ఇక్కడ ఎయిర్ పోర్టు ప్రతిపాదనపై ఫీజబులిటీ నివేదిక సానుకూలంగా ఉందని చెప్పారు.

# మతంలోని మూఢనమ్మకాలను గుర్తించే అధికారం మాకు ఉంది

‘శబరిమలలో స్త్రీల ప్రవేశం’ అంశంపై జరుగుతున్న విచారణ సందర్భంగా బుధవారం సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. మతపరమైన ఆచారాల్లో ఏది మూఢనమ్మకమో, కాదో నిర్ణయించే అధికారం, హక్కు న్యాయస్థానానికి ఉందని పేర్కొంది. ‘న్యాయమూర్తులు చట్టం విషయంలో మాత్రమే నిపుణులు, మత విషయాల్లో కాదు. కాబట్టి న్యాయస్థానాలు మత ఆచారాల విషయంలో ఎలాంటి నిర్ణయం తీసుకోలేవు’ అన్న కేంద్ర ప్రభుత్వ వాదనకు ప్రతిస్పందనగా సుప్రీంకోర్టు ఈ వ్యాఖ్యలు చేసింది. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలో, 9 మంది న్యాయమూర్తుల రాజ్యాంగ ధర్మాసనం శబరిమల కేసును విచారణ చేస్తోంది. ఈ ధర్మాసనంలో జస్టిస్? బి.వి. నాగరత్న, జస్టిస్ ఎం.ఎం. సుందరేశ్?, జస్టిస్? అహసానుద్దీన్ అమానుల్లా, జస్టిస్ అరవింద్ కుమార్, జస్టిస్ అగస్టిన్ జార్జ్ మాసిహ్, జస్టిస్? ప్రసన్న బి.వరాలే, జస్టిస్ ఆర్ మహదేవన్, జస్టిస్ జోయ్ మాల్య బాగ్చీ ఉన్నారు. ఈ బెంచ్ ఆధ్వర్యంలో కేరళలోని శబరిమల ఆలయంతో సహా, వివిధ మత ప్రదేశాల్లో మహిళలు ఎదుర్కొంటున్న వివక్షపై, అలాగే వివిధ మతాల్లో ఉన్న స్త్రీ మత స్వేచ్ఛ పరిధిపై విచారణ జరుగుతోంది.




**కోర్టులకు ఆ అధికారం ఎక్కడిది?**

కేంద్రం తరపున హాజరైన సొలిసిటర్ జనరల్ తుషార్? మెహతా, “ఒక ఆచారం మూఢనమ్మకమని కోర్టు ఎలా నిర్ణయిస్తుంది? ఒక వేళ అది మూఢనమ్మకమని భావించినప్పటికీ, దానిని నిర్ధరించాల్సింది కోర్టు కాదు. రాజ్యాంగంలోని ఆర్టికల్? 25(2)(బి) ప్రకారం చట్టసభలు (లెజిస్లేచర్?)? మాత్రమే సంస్కరణ (రిఫార్మ్? లా) చట్టాలను తీసుకురావాల్సి ఉంటుంది. ఎలా అంటే, ఒక నిర్దిష్ట ఆచారం మూఢనమ్మకం అని, దానికి సంస్కరణ అవసరమని శాసన సభలు చెప్పవచ్చు. చేతబడి లాంటి ఆచారాలను నిరోధించడానికి ఇప్పటికే అనేక చట్టాలు ఉన్నాయి” అని పేర్కొన్నారు.

**కోర్టుకు ఆ హక్కు ఉంది!**

మెహతా వాదనపై జస్టిస్ అమానుల్లా స్పందిస్తూ, “ఏదైనా మతాచారం మూఢనమ్మకమా, కాదా అని నిర్ణయించే హక్కు న్యాయస్థానానికి ఉంది. ఆ తర్వాత ఏం చేయాలనేది శాసనసభ చూసుకుంటుంది. కానీ శాసనసభ నిర్ణయమే అంతిమం అని కోర్టులో చెప్పలేరు” అని పేర్కొన్నారు. దీనిపై మెహతా స్పందిస్తూ, “మీరు లా విషయంలో నిపుణులు. మత విషయాల్లో కాదు. కనుక ఒక ఆచారాన్ని కేవలం మూఢనమ్మకంగా కోర్టు తేల్చలేదు. మనం ఎంతో వైవిధ్యమైన సమాజంలో ఉన్నాం. నాగాలాండ్‌లో మతపరమైన అంశం గా భావించేది, నాకు మూఢనమ్మకంగా అనిపిం చవచ్చు. మహారాష్ట్రలో ‘బ్లాక్ మ్యాజిక్ చట్టం’ ఉంది. అది మా ప్రాంతంలో ఉన్న ఆచారం, అందుకే మేము దానిని ఆర్టికల్ 25(2)(బి) కింద రక్షిస్తామని వారు అనవచ్చు” అని వాదించారు.

**చేతబడుల మాటేమిటి?**

దీనిపై జస్టిస్ బాగ్చీ స్పందిస్తూ, “ఒకవేళ చేతబడి మతపరమైన ఆచారంలో భాగంగా ఉంటే, దానిని మూఢనమ్మకంగా పరిగణించలేమా? మీ వాదన ప్రకారం, చేతబడి లాంటి ఆచారాలను నిషేధించే బాధ్యత శాసనసభకు మాత్రమే ఉంది. ఒక వేళ చట్టసభలు వీటి విషయంలో మౌనంగా ఉన్నాయని, ఎవరైనా ఆర్టికల్? 32 కింద కోర్టును ఆశ్రయిస్తే, ప్రజారోగ్యం, నైతికత, శాంతిభద్రతలను దృష్టిలో ఉంచుకొని, ఆ ఆచారాన్ని నిషేధించడానికి కోర్టు ఆదేశాలు ఇవ్వలేదా?” అని ప్రశ్నించారు. దీనిపై సొలిసిటర్ జనరల్ స్పందిస్తూ, “ఆరోగ్యం, నైతికత, శాంతిభద్రతల పరిధిలోకి వస్తే న్యాయ సమీక్ష చేయవచ్చు. కానీ మూఢనమ్మకం అనే కారణంతో కాదు” అని సమాధానం ఇచ్చారు.

**మరో మతంలోని అభిప్రాయాలను రద్దులేరు**

జస్టిస్ నాగరత్న తన అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తూ, “ఏది అత్యవసర మతపరమైన ఆచారమో నిర్ణయించేటప్పుడు, కోర్టులు ఆ నిర్దిష్ట మతానికి చెందిన తత్వశాస్త్రాన్ని మాత్రమే ఆధారంగా చేసుకోవాలి. అంతేకాని మరో మతంలోని అభిప్రాయాలను దీనికి వర్తింపజేసి, అది అత్యవసర ఆచారం కాదని చెప్పలేరు. ఆరోగ్యం, నైతికత, శాంతిభద్రతలకు లోబటి, ఆయా మతాల తత్వాన్ని బట్టే కోర్టులు నిర్ణయాలు తీసుకోవాల్సి ఉంటుంది” అని అన్నారు.

**కేసు నేపథ్యం**

2018 సెప్టెంబర్‌లో ఐదుగురు న్యాయమూర్తుల రాజ్యాంగ ధర్మాసనం 4:1 మెజారిటీతో శబరిమల ఆలయంలోకి 10 నుంచి 50 ఏళ్లలోపు మహిళల ప్రవేశంపై ఉన్న నిషేధాన్ని ఎత్తివేసింది. మహిళ ప్రవేశంపై నిషేధం ఉండడం రాజ్యాంగానికి విరుద్ధమని పేర్కొంది. ఆ తర్వాత 2019 నవంబర్? 14న అప్పటి సీజేఐ రంజన్? గొగోయ్? నేతృత్వంలోని ధర్మాసనం 3:2 మెజారిటీతో ఈ అంశాన్ని 9 మంది సభ్యులుగల అత్యున్నత ధర్మాసనానికి బదిలీ చేసింది.

# భవానీపుర్ అసెంబ్లీ స్థానానికి మమత నామినేషన్

బంగాల్ రాజకీయాల్లో మరోసారి హైవోల్టేజ్ పోరుకు రంగం సిద్ధమైంది. రాష్ట్ర ముఖ్యమంత్రి, తృణమూల్ కాంగ్రెస్ అధినేత్రి మమతా బెనర్జీ భవానీపుర్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి బుధవారం తన నామినేషన్ పత్రాలు దాఖలు చేశారు. భారీ ర్యాలీ మధ్య అలిపుర్ సర్వే భవన్‌కు చేరుకున్న ఆమె, పార్టీ కార్యకర్తల నినాదాల నడుమ నామినేషన్ సమర్పించారు. కాళీఘాట్‌లోని తన నివాసం నుంచి ప్రారంభమైన రోడ్‌షోలో మమతా బెనర్జీ సుమారు 800 మీటర్లు నడుచుకుంటూ వెళ్లారు. మార్గమధ్యంలో అభిమానులకు చేతులు జోడించి అభివాదం చేశారు. తన జీవితంలో అన్నీ ఇక్కడి నుంచే ప్రారంభమయ్యాయని, తాను భవానీపుర్‌లోనే పుట్టి పెరిగానంటూ భావోద్వేగంగా స్పందించారు. అయితే ఈసారి భవానీపూర్ పోరు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది. ఎందుకంటే, ఆమెకు ప్రత్యర్థిగా బీజేపీ నాయకుడు, ప్రతిపక్ష నేత సువేందు అధికారి రంగంలో ఉన్నారు. ఇప్పటికే 2021 అసెంబ్లీ ఎన్నికల్లో నందిగ్రామ్‌లో మమతా బెనర్జీని ఓడించిన సువేందు అధికారి, ఈసారి భవానీపుర్‌లో కూడా ఆమెను ఎదుర్కొంటున్నారు. దీంతో ఈ పోటీపై రాష్ట్రవ్యాప్తంగా ఉత్కంఠ నెలకొంది. 2021లో నందిగ్రామ్‌లో ఓటమి తర్వాత మమతా బెనర్జీ భవానీపుర్ ఉపఎన్నికలో విజయం సాధించిన విషయం తెలిసిందే. అప్పట్లో ఎమ్మెల్యే సోభాందేబ్ చట్టోపాధ్యాయ తన పదవికి రాజీనామా చేసి ఆమెకు అవకాశం కల్పించారు. ఇప్పుడు అదే భవానీపుర్ నుంచి మమతా మళ్లీ పోటీకి దిగడం గమనార్హం. ఇదిలా ఉంటే, సువేందు అధికారి ఏప్రిల్ 2న తన నామినేషన్ దాఖలు చేశారు. ఆ సందర్భంగా కేంద్ర హోంమంత్రి అమిత్ షా, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు సమిక్ భట్టాచార్య ఆయనతో కలిసి హాజరయ్యారు. ఈ ఎన్నికల్లో సువేందు అధికారి భవానీపుర్‌తో పాటు నందిగ్రామ్ నుంచి కూడా పోటీ చేస్తున్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మమతా బెనర్జీ ఇప్పటికే పలు సభలు నిర్వహిస్తున్నారు. బీజేపీని “బంగాలీ సంస్కృతికి బాహ్య శక్తి”గా చిత్రీకరిస్తూ విమర్శలు చేస్తున్నారు. “ఎగ్ అండ్ ఫిష్” వ్యాఖ్యలతో ప్రాంతీయ భావోద్వేగాలను ప్రస్తావిస్తున్నారు. అలాగే ఇతర



రాష్ట్రాల్లో బంగాలీ కార్మికులపై జరుగుతున్న దాడుల అంశాన్ని కూడా ఆమె ప్రచారంలో ప్రస్తావిస్తున్నారు. ఇక తృణమూల్ కాంగ్రెస్ తమ ఎన్నికల ప్రచారంలో సంక్షేమ పథకాలపై దృష్టి పెట్టింది. ముఖ్యంగా లక్ష్మీర్ భండార్ పథకాన్ని హైలైట్ చేస్తోంది. ఈ పథకం కింద సాధారణ వర్గ మహిళలకు నెలకు రూ.1500, ఎస్సీ/ఎస్టీ మహిళలకు రూ.1700 ఆర్థిక సహాయం అందిస్తామని ప్రకటించింది. అలాగే నిరుద్యోగ యువతకు కూడా నెలకు రూ.1500 అందిస్తామని హామీ ఇస్తోంది. మరోవైపు, బీజేపీ అక్రమ వలసదారుల అంశాన్ని ప్రధాన అజెండాగా తీసుకుని ప్రచారం సాగిస్తోంది. నందిగ్రామ్ ఫలితాన్ని భవానీపుర్‌లో పునరావృతం చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. సువేందు అధికారి నామినేషన్ సందర్భంగా మాట్లాడిన అమిత్ షా, “ఈసారి ఎవ్వరూ భయపడాల్సిన అవసరం లేదు. ఎవరూ ఓటర్లను అడ్డుకోలేరు. టీఎంసీని బంగాళాఖాతంలో కలిపేయాలి” అంటూ కార్యకర్తల్లో జోష్ నింపారు. నామినేషన్ సందర్భంగా మమతా బెనర్జీతో పాటు పలువురు పార్టీ నేతలు, కుటుంబ సభ్యులు హాజరయ్యారు. కోల్?కతా మేయర్ ఫిర్హాద్ హకీం సతీమణి రూబీ హకీం, స్థానిక నేతలు కూడా పాల్గొన్నారు. భవానీపుర్ ప్రాంతాన్ని మినీ ఇండియాగా అభివర్ణిస్తూ, వివిధ మతాలు, భాషల ప్రజలు కలిసి జీవిస్తున్న ప్రాంతమని టీఎంసీ ప్రచారం చేస్తోంది.

అయితే ఓటర్ల జాబితా నుంచి పేర్లు తొలగించడంపై మమతా బెనర్జీ ఆందోళన వ్యక్తం చేశారు. “చాలా మంది పేర్లు ఓటర్ లిస్ట్ నుంచి తొలగించారు. ఎందుకు ఇలా జరిగిందో అర్థం కావడం లేదు. ఈ విషయంపై మేము మళ్లీ కోర్టును ఆశ్రయిస్తాం” అని ఆమె తెలిపారు. ఈసారి బంగాల్? అసెంబ్లీకి మొత్తం 294 స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. ఏప్రిల్ 23, 29 తేదీల్లో రెండు దశల్లో పోలింగ్ నిర్వహించనున్నారు. మే 4న ఓట్ల లెక్కింపు జరుగుతుంది.

# కాల్పుల విరమణ శాశ్వత శాంతికి దారి తీస్తుంది

అమెరికా– ఇరాన్ కాల్పుల విరమణ ఒప్పందాన్ని భారత్ స్వాగతించింది. రెండు వారాల కాల్పుల విరమణ పశ్చిమాసియాలో శాశ్వత శాంతికి దారి తీస్తుందని ఆశాభావం వ్యక్తం చేసింది. ఈ మేరకు విదేశాంగ శాఖ ఒక ప్రకటన విడుదల చేసింది. యుద్ధం వల్ల ఆ ప్రాంతంలో ఉంటున్న ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని పేర్కొంది. ప్రపంచ ఇంధన సరఫరాతో పాటు అంతర్జాతీయ వాణిజ్య వ్యవస్థల్లో తీవ్ర అంతరాయం ఏర్పడిందని తెలిపింది. ఉద్రిక్తతలు తగ్గించడానికి చర్చలు, దౌత్యపరమైన సంప్రదింపులే సరైన మార్గాలని వెల్లడించింది. అంతర్జాతీయ వాణిజ్యానికి అత్యంత కీలకమైన హర్మూజ్ జలసంధి గుండా నౌకల రాకపోకలు ఎలాంటి ఆటంకాలు లేకుండా సాగాలని తాము కోరుకుంటున్నట్లు విదేశాంగశాఖ స్పష్టం చేసింది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ టెహ్రాన్‌తో రెండు వారాల కాల్పుల విరమణ, సైనిక చర్యను నిలిపివేస్తున్నట్లు ప్రకటించిన తర్వాత విదేశాంగ మంత్రిత్వ శాఖ ఈ సలహాను జారీ చేసింది. అలాగే, హర్మూజ్ జలసంధి గుండా నౌకల రాకపోకల గురించి భారత విదేశాంగ అధికార ప్రతినిధి రణ్‌ధీర్ జైస్వాల్ మాట్లాడారు. ఇప్పటికే అనేక నౌకలు హర్మూజ్ జలసంధిని దాటాయని, గల్ఫ్ దేశాల్లోని భాగస్వాములందరితో సంప్రదింపులు కొనసాగుతున్నాయని చెప్పారు. భారత నౌకలను వీలైనంత త్వరగా వెనక్కి తీసుకురావడానికి ప్రయత్నిస్తున్నామని ఆయన పేర్కొన్నారు.

మరోవైపు, పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు పెరుగుతున్న నేపథ్యంలో కీలక పరిణామం జరిగింది. ఇరాన్, అమెరికా రెండూ రెండు వారాల పాటు ఘర్షణలకు విరామం ప్రకటించాయి. హర్మూజ్ జలసంధిని రెండు వారాల పాటు తాత్కాలికంగా తెరుస్తున్నట్లు ఇరాన్? విదేశాంగ మంత్రి సయ్యద్? అబ్బాస్ కూడా ప్రకటించారు. అంతకుముందు, చమురు రవాణా మార్గానికి కీలకమైన హర్మూజ్? జలసంధిని తెరిచేందుకు ఇరాన్? అంగీకరించిందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్? కూడా ప్రకటించారు. దీంతో ఆ దేశంపై రెండు వారాల పాటు ఎటువంటి దాడులు చేయబోమని ఆయన స్పష్టం చేశారు. అయితే, యుద్ధ ముగింపునకు పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్, ఫీల్డ్ మార్షల్ అసీమ్ మునీర్ తనతో చర్చలు జరిపారని ట్రంప్ పేర్కొన్నారు. ఇరాన్‌పై దాడులు నిలిపివేయాలని తనను కోరారని చెప్పారు.

**భారతీయులకు వీజూా అడ్వైజరీ**

ఇదిలా ఉండగా, కాల్పుల విరమణ ఒప్పందం జరిగిన కొద్ది గంటల తర్వాత టెహ్రాన్?లోని భారత రాయబార కార్యాలయం ఓ అడ్వైజరీ జారీ చేసింది. వీలైనంత త్వరగా భారత పౌరులు ఇరాన్? విడిచి రావాలని సూచించింది. ఎంబసీ అధికారుల సూచనతో సురక్షిత మార్గాల ద్వారా రావాలని వెల్లడించింది. అయితే, భారత ఎంబసీని సంప్రదించకుండా ఎవరూ సరిహద్దువైపు వెళ్లవద్దని పేర్కొంది. “పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితుల దృష్ట్యా, ఇరాన్‌లో ఉన్న భారత పౌరులు, రాయబార కార్యాలయంతో సమన్వయం చేసుకోవాలి. వారు సూచించిన మార్గాలను ఉపయోగించి, త్వరితగతిన ఇరాన్ నుంచి నిష్క్రమించాలి.” అని భారత రాయబార కార్యాలయం ఎక్స్?లో పోస్ట్ చేసింది. అలాగే, అత్యవసర పరిస్థితుల దృష్ట్యా ఎంబసీ హెల్ప్?లైన్? నెంబర్లు, ఈమెయిల్? ఐడీని అందుబాటులో ఉంచింది.


భారత ఎంబసీ హెల్ప్‌లైన్ల నంబర్లు: 989128109115, 989128109109, 989128109102, 989932179359

ఫిబ్రవరి 28న పశ్చిమాసియాలో ఘర్షణలు తలెత్తినప్పుడు విద్యార్థులతో సహా దాదాపు 9,000 మంది భారతీయులు ఇరాన్‌లో ఉన్నట్లు అధికార వర్గాలు తెలిపాయి. అయితే, ఇప్పటివరకు దాదాపు 1,800 మంది భారతీయులు స్వదేశానికి తిరిగి వచ్చినట్లు పేర్కొన్నాయి. ఇదిలా ఉండగా, ఫిబ్రవరి 28న అమెరికా– ఇజ్రాయెల్? జరిపిన సంయుక్త దాడిలో ఇరాన్ సుప్రీం లీడర్ అయతొల్లా అలీ ఖమేనీ మృతిచెందారు. ఆయనతో పాటు మరికొంత మంది ఉన్నతాధికారులు కూడా చనిపోయారు. ?అందుకు, ప్రతీకార చర్యగా ఇస్లామిక్ రిపబ్లిక్ యుద్ధానికి దిగింది. దీంతో ఈ యుద్ధం మొత్తం గల్ఫ్ ప్రాంతానికి విస్తరించింది.

## తమిళనాడు, కేరళ, బెంగాల్, అసోంలో గెలుపెవరిది?

తమిళనాడు, పశ్చిమబెంగాల్, కేరళ, అస్సాంలో ఈ నెలలో జరిగే అసెంబ్లీ ఎన్నికలపై ఇప్పటికే పలు సర్వే సంస్థలు ఓటర్ల నుంచి అభిప్రాయ సేకరణలు చేసి ఫలితాలు ప్రకటించాయి. ఇప్పుడు సీఓటర్ సంస్థ తన తాజా సర్వేలో ఆయా రాష్ట్రాల్లో తాజాగా మారిన పరిస్థితుల ఆధారంగా మరింత పక్కాగా తన సర్వే ఫలితాలను వెల్లడించింది. సీఓటర్ తాజాగా నిర్వహించిన తాజా ఒపీనియన్ పోల్ ఫలితాలు ఎలా ఉన్నాయో ఓసారి చూద్దాం.. సి–వోటర్ ఒపీనియన్ పోల్ ప్రకారం తమిళనాడులో పోటీ హోరాహోరీగా కొనసాగుతోంది. అధికార డీఎంకే కూటమి 41 శాతం ఓట్లతో ముందంజలో ఉండగా, దాని తర్వాతి స్థానంలో 38 శాతం ఓట్లతో అన్నాడీఎంకే కూటమి ఉంది. విజయ్ కొత్త పార్టీ టీవీకేకు అధికారం సంగతి తర్వాత.. కనీస సీట్లు రావడం కూడా కష్టమేనని తేలిపోయింది. పశ్చిమబెంగాల్లో అధికార తృణమూల్ కాంగ్రెస్ 44 శాతం ఓట్లతో ముందంజలో కనిపిస్తోంది. బీజేపీకి 40 శాతం దక్కే అవకాశం ఉందని సర్వేలో తేలింది. అలాగే అస్సాంలో మరోసారి బీజేపీ ప్రభుత్వ ఏర్పాటు ఖాయంగా కనిపిస్తోందని సీఓటర్ ఒపీనియన్ పోల్ తేల్చింది. అస్సాంలో, బీజేపీ కూటమి 48 శాతం ఓట్లతో ఆధిక్యంలో ఉండగా, కాంగ్రెస్ కూటమి 35శాతం ఓట్లు మాత్రమే సాధించే అవకాశం ఉందని ఈ సర్వేలో తేలింది. చివరిగా కేరళలో ఈసారి అధికార మార్పిడి తప్పేలా లేదు. అధికార ఎల్డీఎఫ్ కు 36 శాతం ఓట్లు మాత్రమే లభిస్తున్నాయని సీఓటర్ సర్వే తెలిపింది. విపక్ష యూడీఎఫ్ మాత్రం 40 శాతం ఓట్లతో ఆధిక్యంలో ఉన్నట్లు తేలింది. ఈ నాలుగు రాష్ట్రాలతో పాటు కేంద్రపాలిత ప్రాంతమైన పుదుచ్చేరిలో ఫలితాలు మే 4న వెలువడనున్నాయి.

## మహిళలకు రూ.2000- యువతకు ఉద్యోగాలు



అసెంబ్లీ ఎన్నికల వేళ బంగాల్ ప్రజలకు కాంగ్రెస్ పార్టీ భారీ హామీలు ప్రకటించింది. బంగాల్‌లో అధికారంలోకి వస్తే ప్రతి మహిళకు నెలకు 2 వేల రూపాయల చొప్పున ఆర్థిక సాయం అందిస్తామని పేర్కొంది. ఈ మేరకు ఎన్నికల మ్యానిఫెస్టోను కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే విడుదల చేశారు. మహిళల భద్రత కోసం ప్రత్యేకంగా ఫాస్ట్ ట్రాక్ కోర్టులను ఏర్పాటు చేస్తామని ఖర్గే తెలిపారు. విద్యార్థినులకు పీజీ వరకు ఉచిత విద్యను అందిస్తామని హామీ ఇచ్చారు. రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి 10 లక్షల రూపాయల వరకు ఉచిత ఆరోగ్య బీమా సౌకర్యం కల్పిస్తామని వెల్లడించారు. దీనికయ్యే ఖర్చును పూర్తిగా ప్రభుత్వమే భరిస్తుందని ఖర్గే పేర్కొన్నారు. సన్నకారు, భూమిలేని రైతులకు ఏడాదికి 15 వేల రూపాయల చొప్పున పెట్టుబడి సాయం అందిస్తామని ప్రకటించారు. వ్యవసాయ అవసరాల కోసం 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ సరఫరా చేస్తామని ఖర్గే స్పష్టం చేశారు. ‘యువ సమ్మాన్’ పథకం కింద ప్రభుత్వంలో ఉన్న ఖాళీ పోస్టులను ఏడాదిలోగా భర్తీ చేస్తామని స్పష్టం చేశారు. బంగాల్‌లోని ప్రతి జిల్లాలో కృత్రిమ మేధ, నైపుణ్యాభివృద్ధి కేంద్రాలను ఏర్పాటు చేస్తామని ఖర్గే వెల్లడించారు.

## ఉగ్రవాద సంస్థలతో లింక్ ఇద్దరు ప్రభుత్వ ఉద్యోగుల తొలగింపు



ఉగ్రవాద సంస్థలతో సంబంధాలు ఉన్నాయనే ఆరోపణలతో ఇద్దరు ప్రభుత్వ ఉద్యోగులను విధుల నుంచి తొలగించారు జమ్ము కశ్మీర్? లెఫ్టినెంట్? గవర్నర్? మనోజ్ సిన్హా. లష్కర్–ఎ–తొయిబా, హిజ్బుల్ ముజాహిదీన్‌తో లాంటి ఉగ్రవాద సంస్థలతో సంబంధాల నేపథ్యంలో రాజ్యాంగంలోని ఆర్టికల్ 311(2)(సి) ప్రకారం తొలగించినట్లు బుధవారం అధికార వర్గాలు తెలిపాయి. ఫర్హాత్ అలీ ఖండే, మహమ్మద్ షఫీ దార్‌ను ఉద్యోగం నుంచి తొలగించినట్లు చెప్పాయి. ప్రభుత్వ సంస్థల నుంచి ఉగ్రవాద శక్తులను నిర్మూలించే లక్ష్యంతో ప్రభుత్వం చేపట్టిన ‘ఉగ్రవాదంపై జీరో టాలరెన్స్’ విధానంలో భాగంగా ఈ చర్యలు తీసుకున్నట్లు పేర్కొన్నాయి.

2011లోనే ఫర్హాత్ అలీ ఖండే అరెస్ట్

రాంబన్ జిల్లా విద్యాశాఖలో క్లాస్– ఉద్యోగి ఫర్హాత్ అలీ ఖండే హిజ్బుల్ ముజాహిదీన్ ఉగ్రవాద సంస్థ కోసం పనిచేస్తున్నాడని అధికారులు గుర్తించారు. ఆ ప్రాంతంలో ఉగ్రవాద కార్యకలాపాలను పునరుద్ధరించడానికి, నెట్‌వర్క్‌ల నిర్మాణానికి తన ప్రభుత్వ పదవిని ఒక ముసుగుగా వాడుకుంటున్నాడని ఆరోపణలు ఉన్నట్లు తెలిపారు. అధికార వర్గాల సమాచారం ప్రకారం, ఉగ్రవాదుల కుటుంబాలకు నిధులు పంపిణీ చేసే హవాలా నెట్‌వర్క్‌పై 2011లో జరిగిన దర్యాప్తులో ఖండే మొదటిసారిగా భద్రతా సంస్థల కంట్లో పడ్డాడు. అదే ఏడాది అతడిని అరెస్టు చేసినప్పటికీ, తరువాత బెయిల్ పొంది తన కార్యకలాపాలను కొనసాగించాడని ఆరోపణలు ఉన్నాయి. అతడు ఉగ్రవాద నెట్‌వర్క్‌లతో సంబంధాలు కొనసాగిస్తూ, మధ్యవర్తిగా వ్యవహరించాడని దర్యాప్తులో వెల్లడైంది. 2022లో అతడిపై ప్రత్యేక కోర్టులో ఛార్జిషీట్ దాఖలు చేశారని పేర్కొన్నారు.

**బెయిల్‌పై వచ్చి ఉగ్రవాద కార్యకలాపాలు**

“2011 ఏప్రిల్ వరకు ఫర్హాత్ హిజ్బుల్ ముజాహిదీన్ కోసం పనిచేస్తున్నాడనే విషయం మాకు తెలియదు. ఏడు ఉగ్రవాద కుటుంబాలకు నిధులు పంపిణీ చేస్తున్న క్రమంలో జమ్ము కశ్మీర్ పోలీసులు పట్టుకున్న ఒక హిజ్బుల్ ముజాహిదీన్ ఉగ్రవాది విచారణలో అతడి పేరు చెప్పాడు. అప్పుడు పోలీసులు ఫర్హాత్‌ను అదుపులోకి తీసుకుని జైలులో పెట్టారు. కానీ 2011 అక్టోబర్‌లో అతడు బెయిల్ పొంది తన ఉగ్రవాద కార్యకలాపాలను కొనసాగించాడు.” అని అధికార వర్గాలు వెల్లడించాయి.

**క్రియాశీల ఉగ్రవాద సహచరుడిగా మారిన దార్**

మరో ఉద్యోగి బండిపోరాకు చెందిన మహమ్మద్ షఫీ దార్ గ్రామీణాభివృద్ధి శాఖలో పనిచేస్తున్నాడని, అతడిది కారుణ్య నియామకమని అధికారులు తెలిపారు. అతడు లష్కర్–ఎ–తొయిబాకు ఉగ్రవాద సహచరుడిగా వ్యవహరిస్తున్నాడని గుర్తించారు. ఉగ్రవాదుల కదలికలను సులభతరం చేయడం, సురక్షిత గృహాలను ఏర్పాటు చేయడం, భద్రతా దళాల గురించి సున్నితమైన సమాచారాన్ని పంచుకోవడం సహా రవాణా, ఆపరేషనల్ మద్దతును అందిస్తున్నాడని ఆరోపణలు ఉన్నట్లు చెప్పారు. 2025 ఏప్రిల్‌లో జరిగిన సంయుక్త నాకా తనిఖీలో దార్ పట్టుబడ్డాడు. అతడి వద్ద నుంచి ఏకే–56 రైఫిల్, గ్రెనేడ్‌తో సహా ఆయుధాలు, మందుగుండు సామగ్రిని స్వాధీనం చేసుకున్నట్లు వర్గాలు తెలిపాయి. అనంతరం జరిపిన విచారణలో అతడు క్రియాశీల ఉగ్రవాద సహచరుడిగా మారాడని, భద్రతా దళాలపై దాడుల ప్రణాళికలో పాలుపంచుకున్నాడని ఆరోపణలు ఉన్నట్లు తేలింది.

**90 మందికి పైగా ప్రభుత్వ ఉద్యోగుల తొలగింపు**

ఇప్పటివరకు జమ్ము కశ్మీర్‌లో ఉగ్రవాద సంబంధాలు ఉన్నాయనే ఆరోపణలు ఎదుర్కొంటున్న 90 మందికి పైగా ప్రభుత్వ ఉద్యోగులను తొలగించారు. ఉగ్రవాదాన్ని నిర్మూలనకు, ప్రభుత్వ వ్యవస్థలో దేశానికి హానికరమైన ఏ అంశమూ పనిచేయకుండా చూసేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ప్రభుత్వ యంత్రాంగం నుంచి ఉగ్రవాదమనే క్యాన్సర్ అంతం చేసే వరకు తాను విశ్రమించబోనని లెఫ్టినెంట్ గవర్నర్? మనోజ్ సిన్హా ఇటీవల వ్యాఖ్యానించారు. భద్రతా సంస్థలు ఉగ్రవాద మహమ్మారిని పూర్తిగా, శాశ్వతంగా అంతం చేస్తాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

## సంపాదకీయం

# ముంచుకొస్తున్న జనాభా సంక్షోభం

ఒకప్పుడు 'జనాభా నియంత్రణ' లక్ష్యంగా సాగిన ప్రభుత్వ విధానాలు, ఇప్పుడు 'జనాభా నిర్వహణ' వైపు మళ్లాల్సిన అసాధారణ పరిస్థితి ఏర్పడింది. జపాన్, చైనా వంటి దేశాలు ఎదుర్కొంటున్న 'వృద్ధాప్య జనాభా' సంక్షోభం ఇప్పుడు తెలంగాణ గడప తడుతోంది. రాష్ట్రంలో సంతానోత్పత్తి రేటు ప్రమాదకర స్థాయికి పడిపోతుండటం భవిష్యత్తు సామాజిక, ఆర్థిక భద్రతపై ఆందోళన కలిగిస్తోంది. ఒక రాష్ట్ర జనాభా స్థిరంగా ఉండాలంటే సంతానోత్పత్తి రేటు 2.1 శాతం ఉండాలి. కానీ జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే ప్రకారం, తెలంగాణలో సంతానోత్పత్తి రేటు 1.7 శాతానికి పడిపోయింది. ప్రస్తుతం ఇది 1.5 శాతానికి చేరుకుందని అంచనా. అంటే, ప్రతి దంపతులు సగటున ఇద్దరు పిల్లలను కూడా కనడం లేదు. పట్టణ ప్రాంతాల్లో ఈ రేటు 1.8 శాతం ఉండగా, గ్రామీణ ప్రాంతాల్లో 1.7 శాతంగా నమోదైంది. ఆశ్చర్యంగా గ్రామీణ ప్రాంతాల్లోనే రేటు కొంచెం తక్కువగా ఉండటాన్ని గమనించవచ్చు. తగ్గుతున్న జననాల సంఖ్య! 2019 నుండి 2023 మధ్య కాలంలో తెలంగాణాలో నమోదైన జననాల సంఖ్యలో 22.4 శాతం తగ్గుదల కనిపించింది. దేశంలో యూపీ, బీహార్ లాంటి రాష్ట్రాల్లో సంతానోత్పత్తి రేటు పెరుగుతున్నా, తెలంగాణలో మాత్రం ఈ తగ్గుదల తీవ్రంగా ఉండటం ఒక 'రీజినల్ అవుట్ లయర్'గా నిపుణులు చెబుతున్నారు. జాతీయ సగటు సంతానోత్పత్తి రేటు సుమారు 2.0 శాతం ఉండగా, తెలంగాణలో అది 1. 6 నుండి 1.5 శాతానికి పడిపోయింది. 2035 నాటికి సంతానోత్పత్తి రేటు 1.5 శాతం వద్దే ఉండిపోయి, జనాభా వృద్ధి రేటు దాదాపు 'సున్నా'కి చేరుకుంటుందని అంచనా. సంతానోత్పత్తి రేటు ఇలాగే పడిపోతే.. భవిష్యత్తులో యువత సంఖ్య తగ్గి, వృద్ధుల సంఖ్య పెరిగి 'జనాభా పిరమిడ్' తలకిందులయ్యే ప్రమాదం ఉంది. దీనికి కారణం మహిళల్లో విద్య, ఉపాధి అవకాశాలు పెరగడం వల్ల ఆలస్యంగా వివాహాలు జరగడం. మారుతున్న జీవనశైలి, ఒత్తిడి వల్ల సంతానలేమి సమస్యలు ఎదురు కావడం. పిల్లల పెంపకం, నాణ్యమైన విద్య, కార్పొరేట్ వైద్యం సామాన్యుడికి భారంగా మారడం. దశాబ్దాలుగా జరిగిన కుటుంబ నియంత్రణ ప్రచారం వల్ల 'ఒక్కరు లేదా ఇద్దరు' అనే భావన ప్రజల్లో బలంగా నాటుకుపోవడం. ఫలితంగా సంతానోత్పత్తి రేటు క్రమంగా తగ్గుముఖం పట్టింది. ఏ దేశానికైనా యువతే జాతీయ సంపద. జనాభా పెరుగుదల, తగ్గుదల అంటే కేవలం కూడికలు, తీసివేతలు మాత్రమే కాదు.. జనాభా పెరిగినా, తగ్గినా ఆర్థిక, రాజకీయ, సామాజిక పరిస్థితులు అసాధారణంగా మారిపోతాయి. అందుకే జనాభా సమతుల్యత చాలా అవసరం. తెలంగాణతో పాటు దక్షిణాది రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కేరళలోనూ సంతానోత్పత్తి రేటు వేగంగా పడిపోతుంది. అయితే, ఈ సంక్షోభాన్ని ముందే గుర్తించిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నివారణ చర్యలు చేపడుతోంది. దీని కోసం 'పాపులేషన్ మేనేజ్‌మెంట్ పాలసీ' (జనాభా నిర్వహణ విధానం) ముందుకు తెస్తోంది. ఈ విధానం 2026 ఏప్రిల్ 1 నుండి అధికారికంగా అమల్లోకి రానుంది. దీని కోసం ఒక ప్రత్యేక పోర్టల్‌ను లేదా 'గ్రామ, వార్డు సచి వాలయ' వ్యవస్థను ఉపయోగించనుంది. 'మూడో బిడ్డను కంటే పాతిక వేలిస్తాం' అంటూ ముఖ్యమంత్రి చంద్రబాబు ఒక ఆసక్తికర ప్రతిపాదన చేశారు. చైనా, జపాన్ దేశాల్లో జనాభా తగ్గుదల ఒక జాతీయ సంక్షోభంగా మారింది. ఈ సంక్షోభం నుంచి బయటప డేందుకు ఆయా దేశాలు అనేక ప్రయత్నాలు చేస్తున్నప్పటికీ ఆశించిన స్థాయిలో ఫలితాలు రావడం లేదు.. జపాన్ జనాభాలో 30% వృద్ధులే. యువత లేక పరిశ్రమలు మూతబడుతున్నాయి. రోబోలపై ఆధారపడాల్సిన స్థితి వచ్చింది. చైనాలో 'వన్ చైల్డ్ పాలసీ' వల్ల అక్కడ పని చేసేవారి సంఖ్య తగ్గిపోయింది. ఇప్పుడు 'ముగ్గురు పిల్లల' విధానాన్ని తెచ్చినా, పెరిగిన జీవన వ్యయం వల్ల దంపతులు పిల్లలను కనేందుకు ముందుకు రావడం లేదు. చైనాలో పిల్లల పెంపకం, ముఖ్యంగా విద్య, వైద్యం, గృహ నిర్మాణం అత్యంత ఖరీదైనవిగా మారాయి.. నగరాల్లో నివసించే వారు పిల్లలను కనేందుకు ఇది అతిపెద్ద అడ్డంకిగా మారింది. అటు జపాన్‌లోనూ నిలకడలేని జీతాలు, పెరుగుతున్న ఖర్చుల వల్ల యువత పెళ్లి, పిల్లలను కనేందుకు దూరంగా ఉంటున్నారు. చైనా, జపాన్ దేశాల చూశాకనైనా మన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మేల్కోవాలి. ముఖ్యంగా రాష్ట్రంలో విద్యా, వైద్యం, గృహ నిర్మాణం అత్యంత ఖరీదైనవిగా మారాయి. మెట్రో నగరం హైదరాబాద్ లాంటి ప్రాంతాల్లో నివసించే దంపతులు కనీసం ఇద్దరు పిల్లలను కూడా కనే సాహసం చేయడం లేదు.. దీంతో దంపతులు ఒకరు లేదా ఇద్దరికే పరిమితమైపోతున్నారు. సంతానోత్పత్తి రేటు తగ్గడం దేశ, రాష్ట్ర భవిష్యత్తు సామాజిక, ఆర్థిక పునాదులను ప్రభావితం చేసే విషయం. సంతానోత్పత్తి రేటు తగ్గుదలను అరికట్టాలంటే ఒక దీర్ఘకాలిక జనాభా వ్యూహాన్ని అమలు చేయడం అత్యవసరం. చైనా, జపాన్ తరహాలో అనేక ప్రోత్సాహకాలు ప్రవేశపెట్టి, నిబంధనలను కఠినంగా అమలు చేస్తే తప్ప, రాబోయే విపత్తు నుంచి బయటపడే మార్గం లేదు. ప్రభుత్వం స్థానిక సంస్థల్లో 'ఇద్దరు పిల్లల నిబంధన' ఎత్తివేయడం ప్రాథమిక అడుగు మాత్రమే. జనాభా పెరుగుదల అనేది కేవలం చట్టాలతో రాదు.. అది సామాజిక భద్రతతో ముడిపడి ఉంది. 'మేము పిల్లలను కంటే, వారి భవిష్యత్తుకు ప్రభుత్వం అండగా ఉంటుంది' అనే నమ్మకం ప్రజల్లో కలిగించాలి. అందుకోసం పిల్లలను కనేందుకు ముందు కొచ్చిన దంపతులకు ఆర్థిక భరోసా కల్పించాల్సిన అవసరం ఉంది. తెలంగాణ ప్రభుత్వం ఈ విషయంలో ముందు చూపుతో వ్యవహరిస్తేనే, రాబోయే 'వృద్ధాప్య సంక్షోభం' నుండి రాష్ట్రాన్ని కాపాడుకోగలం.

# పోరాట యోధుడు నర్రా రాఘవరెడ్డి



ఆయన కష్టజీవుల రాజ్యస్థాపనకు అహర్నిశలు పోరాడిన ఒక రాజీలేని పోరాట యోధుడు. అలుపెరుగని కమ్యూనిస్టు ధీరుడు. కమ్యూనిస్టు ప్రమాణాలను ప్రాణంగా భావించిన ఆదర్శమూర్తి. ప్రజా ఉద్యమాలే ఊపిరిగా జీవించిన ప్రజల మనిషి. అణగారిన వర్గాల పక్షపాతిగా, కష్ట జీవుల రాజ్య స్థాపనకు అహర్నిశలు పోరాడిన నేత. ఆరు సార్లు చట్టసభకు ఎన్నికైన మచ్చలేని ప్రజాప్రతినిధి. కమ్యూనిస్టుగా రాష్ట్ర రాజకీయాల్లో చెరగని ముద్ర వేసుకున్న ఆ ఆదర్శ నేతనే నర్రా రాఘవరెడ్డి. నర్రా రాఘవరెడ్డి ప్రజాజీవితం అత్యంత పారదర్శకం. ఆయన అతి సాధారణ జీవితం రాజకీయ నేతలకు ఆదర్శం. నర్రా రాఘవరెడ్డి ఆదర్శ కమ్యూ నిస్టు, కడు బీదరికంలో పుట్టి, అంతంత మాత్రం చదువుతో జీవ నం కోసం వలసవెళ్లి మిల్లు కార్మికునిగా జీవితం ఆరంభించిన రాఘవరెడ్డి, కమ్యూనిస్టు పార్టీ సభ్యునిగా, కార్యకర్తగా, నేతగా ఎదిగారు. నిరంతరం ప్రజల మధ్య మసలుతూ, వారి సమస్యలను ఆకళింపు చేసుకొని, ఆ అధికా రులు పాలకుల వద్దకు నిర్భయంగా తీసుకుని, వాటి పరిష్కారానికి కృషి చేస్తుండే చిత్తశుద్ధి కలిగిన రాజకీయ నాయకుడు. సిపిఎం శాసనసభా పక్ష నేతగా పనిచేసిన నర్రా రాఘవరెడ్డి నాల్గవ తరగతి వరకు మాత్రమే విద్యా భ్యాసం చేసినా, బాల్యం నుండే విప్లవ భావజాలాన్ని ఒంటబట్టించు కున్నారు. 1945 ప్రాంతంలో మజ్దూర్ యూనియన్ కమ్యూ నిస్టులో చేరిన నర్రా ఇల్లు విడిచి ముంబయికి వెళ్లి అక్కడ కూలీగా పనిచేస్తు కార్మిక హక్కుల కోసం పోరాడి కార్మిక నేతగా గుర్తింపు సాధించారు. తల్లి మరణంతో తిరిగి ఏనిమిదేళ్లకు స్వగ్రామానికి చేరుకున్న నర్రా 1950లో సిపిఐ పార్టీ సభ్యుడిగా చేరారు. కళాకారుడిగా, జానపద సంభాషణలు, చతురోక్తులు, సామెతలు, పిట్టకథలతో అనర్గళంగా మాట్లాడే నర్రా మాటలకు గ్రామీణులు ఆకర్షితులై ఆయనను అనుసరించారు. 1950లో సిపిఐ జిల్లా కార్యాలయ కార్యదర్శిగా పనిచేసిన నర్రా 1959లో వచ్చిన పంచాయతీ ఎన్నికల్లో చిట్యాల మండలం శివనేనిగూడెం గ్రామ సర్పంచ్‌గా ఎన్నికయ్యారు. 1964 ఎన్నికల్లో తిరిగి సర్పంచ్‌గా గెలిచిన నర్రా మరోసారి జడ్పీలో ఫైనాన్స్ కమిటీ సభ్యుడిగా పనిచేశారు. 1967లో జరిగిన ఎన్నికల్లో తొలిసారిగా నకిరేకల్ శాసన సభ నుండి సిపిఎం అభ్యర్థిగా పోటీ చేసిన నర్రా రాఘవరెడ్డి కాంగ్రెస్ అభ్యర్థి ఎం.కమలమ్మపై గెలిచి తొలిసారి శాసన సభలో అడుగుపెట్టారు. 1972లో జరిగిన ఎన్నికల్లో నకిరేకల్ స్థానం నుండి పోటీచేసిన నర్రా కాంగ్రెస్ అభ్యర్థి ఎం.కమలమ్మ చేతిలో ఓటమి పాలయి, 1978, 1983, 1985, 1989, 1994 ఎన్నికల్లో వరుసగా ఐదు సార్లు నకిరేకల్ ఎమ్మెల్యేగా విజయం సాధించారు. నర్రా రాఘవరెడ్డి 1924 సంవత్స రంలో చిట్యాల మండలంలోని వట్టిమర్తి గ్రామానికి చెందిన నర్రా కమలమ్మ - రాంరెడ్డిలకు దంపతు లకు జన్మించారు. చిరు ప్రాయం లోనే తల్లి కమలమ్మ మరణించడం, తండ్రి పెంపకానికి దూరమై, పెద నాయన నర్రా వెంకటరామిరెడ్డి వద్ద పెరగడం, వెంకట రామిరెడ్డి చనిపోయాక మళ్లీ కన్న తండ్రి రాంరెడ్డి దగ్గరే ఉండాల్సి రావడం, పరిస్థితుల ప్రభావం వల్ల బతుకు దెరువునెతుకుంటూ ఊరొదిలి బొంబాయికి వలస వెళ్లారు. బొంబాయిలో అనేక ఇబ్బందులు ఎదుర్కొని, బట్టల మిల్లులో కార్మికుడుగా చేరారు. కార్మికులకు కనీస హక్కులేని కాలమది. కంపెనీ యాజమాన్యం కార్మికుల కష్టాలు ఆలకించని పరిస్థితులుండేవి. కార్మికుల బాధలు తీర్చడానికి కమ్యూనిస్టు పార్టీకి అనుబంధంగా 'లాల్‌బావుటా' బలమైన కార్మిక సంఘంగా పనిచేసేది. అందులో సభ్యుడుగా చేరిన నర్రా చురుకైన పాత్ర పోషించారు. కంపెనీలు మూతపడడం... 8 ఏళ్ల తర్వాత నర్రా తిరిగి సొంత ఊరొచ్చారు. బొంబాయిలో లాల్‌బావుటాలో పనిచేస్తున్న రోజుల్లోనే కమ్యూనిస్టు సిద్ధాంత పరిజ్ఞానాన్ని జీర్ణించుకున్న నర్రా జిల్లాకు వచ్చాక కమ్యూనిస్టు ఉద్యమం వైపు ఆకర్షితులయ్యారు. 1949లో వట్టిమర్తి గ్రామంలో యువజన సంఘం స్థాపించి అధ్యక్షులుగా పనిచేశారు. కమ్యూనిస్టు పార్టీ కొరియర్‌గా పనిచేశారు. 1950లో కమ్యూనిస్టు పార్టీ సభ్యత్వం పొంది గ్రామ శాఖ కార్యదర్శిగా పనిచేశారు. ఆ తర్వాత తాలూకా కమిటీ సభ్యునిగా ఎన్నికై ప్రజల, కార్యకర్తలతో సత్సంబంధాలు ఏర్పరుచుకున్నారు. జిల్లాకు వచ్చాక గ్రామాల్లో క్షేత్ర స్థాయి కార్యకర్తగా పనిచేశారు. క్రమశిక్షణ, పట్టుదల, కార్యదక్షత కలిగిన నర్రా సిపిఎంలో అంచెలంచెలుగా ఎదుగుతూ ప్రజా ఉద్యమాలకు నాయకత్వం వహించారు. సర్పంచ్ మొదలుకుని శాసన సభసభ్యుని వరకు అనేక పర్యాయాలు గెలుపొంది ప్రజల వాణిని చట్ట సభల్లో వినిపించారు. ప్రజా ఉద్యమ నిర్మాతగా, ప్రజా ప్రతినిధిగా,పాలక వర్గాలకు జంకు పుట్టించారు. శాసనాల రూపకల్పన, వాటి అమలులో జరుగుతోన్న తప్పిదాలను ఎత్తిచూపుతూ ప్రభుత్వ ప్రతినిధులు, అధికారు లకు దిశా దశ నిర్దేశించిన సందర్భాలనేకం ఉన్నాయి. నర్రా రాఘవరెడ్డి యాభై ఏళ్ల ప్రజా జీవితంలో ప్రజలకు బహుముఖ సేవల్ని అందించారు. 1950 నుంచి సిపిఐ పార్టీ సభ్యునిగా కార్యకర్తగా, కళాకారుడుగా సుపరిచితుడే. అంతరంగిక సమస్యలతో పాటు సైద్ధాంతిక విభేదాలతో కమ్యూనిస్టు పార్టీ చీలిన తర్వాత సిపిఎం విధానాలను ముందుకు తీసుకు పోవాలని నర్రా పార్టీలో క్రియా శీలకంగా పనిచేశారు.మళ్లీ 1968లో మొదలైన ఉగ్రవాద చీలికను సైతం ఎదుర్కోవడంలో నర్రా ఎంతో కృషి చేశారు. ఉగ్రవాదం వైపు వెళ్లిన కార్యకర్తల్ని మళ్లీ పార్టీలోకి చేర్చుకునేందుకు ప్రయత్నించారు. ఈ ప్రభావంతోనే 1972లో పార్టీ ఓటమి పాలైనా నిరాశకు గురికాలేదు. 1973లో బీబీనగర్-నడికుడి రైలు మార్గం విస్తరణకు కృషి చేశారు. ఎమర్జెన్సీ తర్వాత ఎమ్మెల్యేగా 1977లో గెలుపొందిన నర్రా శాసన సభలో ప్రజల, పార్టీ వాణిని వినిపించారు. సిపిఎం శాసన సభా పక్ష నేతగా, ఉప నేతగా పలు పర్యాయాలు పనిచేశారు. టిడిపి, కాంగ్రెస్ ప్రభుత్వాల పనితీరుపై అనేక విమర్శనాస్త్రాలు సంధించారు. రాష్ట్ర అభివృద్ధికి చేపట్టాల్సిన ప్రాజెక్టుల, పథకాల రూపకల్పనలో ప్రభుత్వానికి నర్రా పలు సలహాలు, సూచనలు చేసి ప్రజా సంక్షేమానికి పాటుబడ్డారు. పార్టీ నిర్మాణంలో కృషి చేస్తునే శ్రీశైలం ఎడమగట్టు కాల్వ సాధన కోసం అనేక పోరాటాలు చేశారు. ప్రజా ప్రతినిధిగా పార్టీ నాయకునిగా పనిచేయడంతో పాటు ప్రజా సంఘాల నిర్మాణానికి పాటు పట్టారు. గీత కార్మిక సంఘం రాష్ట్ర గౌరవాధ్యక్షులుగా నర్రా ఎన్నికై ఎక్సైజ్ విధానానికి, కాంట్రాక్టు పద్ధతికి వ్యతిరేకంగా ఉద్యమాలు చేసి గుర్తింపు తెచ్చారు. గ్రామ సేవకుల సంఘాన్ని జిల్లాలో ఏర్పాటు చేసి రాష్ట్ర ఉద్యమంగా తీర్చిదిద్దడంలో నర్రా పాత్ర ఎంతో ఉంది. చేనేత కార్మికులసమస్యలపై కూడా అనేక పోరాటాలు సాగాయి. వాటికి నర్రా నాయకత్వం వహించి సంఘాన్ని గుర్తింపులోకి తీసుకొ చ్చేందుకు కృషి చేశారు. పార్టీ జిల్లా, నకిరేకల్ కార్యాలయాల నిర్మాణా నికి కృషి చేశారు. గొల్లసుద్దుల - పిట్టల దొర ఇలా అనేక కళారూపాలు ప్రదర్శించి ప్రజల ఆదరణ పొందారు. సులభతరమైన సామెతలు- పొడుపు కథలు చెప్పి ప్రజల్ని అలరింప జేసేవారు. అనారోగ్యంతో బాధపడుతూ, చికిత్స పొందుతూ ఏప్రిల్ 9, 2015 న మృతి చెందారు.

# పేదరికమే పెద్ద జబ్బు




ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్లుహెచ్ఒ) 1948లో స్థాపించిన సందర్భంగా మొదటి ప్రపంచ ఆరోగ్య సభలు నిర్వహించి, ప్రతి సంవత్సరం ఏప్రిల్ 7 ను ప్రపంచ ఆరోగ్య దినోత్సవంగా 1950 నుండి జరుపుకుంటున్నారు. నిజానికి ప్రపంచం మొదటి ఆరోగ్య దినోత్సవాన్ని 22 జులై, 1949 జరుపుకున్నారు. కానీ విద్యార్థుల భాగస్వామ్యం కోసం ఏప్రిల్ 7కు మార్చారు. ప్రపంచంలోని 51 దేశాలు స్థాపకులుగా, 10 దేశాలు ఒప్పందంపై సంతకాలు చేసి మొత్తం 61 దేశాలు పాలుపంచుకొని 1946 జులై నుండి ఆరోగ్య సంస్థ రాజ్యాంగం ఆమోదించబడి, 1948 ఏప్రిల్ 7 నుండి అమలు చేయబడి, 1950 నుండి డబ్ల్యుహెచ్ఒ సిబ్బంది, దేశాల సంబంధిత సమర్పణల మేరకు డబ్ల్యుహెచ్ఒ డైరెక్టర్ జనరల్ ప్రపంచ ఆరోగ్య దినోత్సవం కోసం ప్రతి సంవత్సరం ఒక కొత్త అంశం (థీమ్) ఎంచుకోవడం జరుగుతుంది. 2024-25 అంచనాల ప్రకారం ప్రపంచం లో 2.15 డాలర్లు (180-190 రూపాయలు) కూడా ఖర్చు పెట్టలేని జనాభా 8.5-10% (690- 800 మిలియన్ల ప్రజలు) తీవ్ర పేదరికంలో జీవిస్తున్నారు. ఆరోగ్యం, విద్య, జీవన ప్రమాణాల లాంటివి పరిగణనలోకి తీసుకుంటే 18% (1.1 బిలియన్లకు పైగా ప్రజలు) తీవ్రమైన పేదరికంలో ఉన్నట్లు తెలుస్తున్నది. కొవి డ్-19 మహమ్మారి తర్వాత సంఘర్షణలు, ఆర్థిక మందగమ నం, యుద్ధాలు లాంటి పరిస్థితుల వల్ల పేదరిక నిర్మూలన నెమ్మదించింది. పేదలపరంగా సబ్ సహారన్, ఆఫ్రికా దారుణంగా ఉన్నది. ప్రపంచంలో ఇప్పటికీ 30 శాతం మంది ప్రజలకు ప్రాథమిక ఆరోగ్య వసతులు లేవు. ప్రపంచంలో 1800 సంవత్సరంలో తీవ్ర పేదరికం 80 శాతం ఉంటే, 2025 నాటికి 10% తగ్గిపోయినప్పటికీ చాలామంది ప్రజల జీవితాలు దుర్భరంగానే ఉన్నాయి. కానీ ఐక్యరాజ్య సమితి సవాళ్లు ఉన్నప్పటికీ 2030 నాటికి పేదరికాన్ని పూర్తిగా నిర్మూలించాలని ప్రయత్నాలు చేస్తూనే ఉన్నది. నిజానికి ప్రపంచ దేశాలలో నిద్ర లేచినప్పటి నుండి ఈ రోజు పూట గడవడం ఎలా అని పుట్టెడు ఆలోచనలు చేసే ప్రజలు పొద్దున్నే నిద్ర లేచి, వ్యాయామం చేసి, సంతులిత ఆహారాన్ని తీసుకొని, ఆరోగ్యాన్ని కాపాడుకుందాం అనే స్పృహ ఎక్కడున్నది? రోజుకు ఒక ఆపిల్ తిను ఆరోగ్యంగా ఉండు అంటున్నాం, కాని ప్రజలందరూ కొని తినగలిగే స్థితిలో ఉన్నారా? వ్యాయామం చేయండి ఆరోగ్యాన్ని కాపాడుకోండి అంటున్నాం, కానీ పేదలు వ్యాయామం చేసే స్థితిలో ఉన్నా రా? వ్యాయామం చేసే స్థితిలో ఉన్న ప్రజలు కూడా అవగా హన రాహిత్యంతో ఆచరించలేకపోతున్నారు. మన దేశంలో 2026-27 బడ్జెట్ ప్రకారం కుటుంబ, ఆరోగ్య సంక్షేమ మంత్రిత్వ శాఖకు రూ.1,06,530.42 ఇది గత సంవత్సరం కంటే 10% అదనం. ప్రజారోగ్యంపై జిడిపిలో1.8%-, 1.9% మాత్రమే. నిజానికి జిడిపిలో కనీసం 2.5% ఆరోగ్యా నికి ఖర్చు చేయాలనుకొని గత 12 సంవత్సరాలుగా నిధుల పెరుగుదలలో 194% పెరిగినప్పటికీ అనుకున్న లక్ష్యానికి చేరుకోలేదు. 2024-25 నివేదికల ప్రకారం జాతీయ ఆరోగ్య మిషన్ నిధులలో కేవలం 62% మాత్రమే ఉపయోగించ బడ్డాయి. ఇండియా స్పెండ్ నివేదిక ప్రకారం దేశంలోని 50 శాతం మంది ప్రజలు ప్రభుత్వ ఆరోగ్య సంరక్షణ సేవలను ఉపయోగించుకోక నిరీక్షణవల్ల మందులు, యంత్రాలు నాణ్యత కోల్పోతున్నాయి. దేశంలో 2025 -26 నాటికి రాష్ట్రాలు తమ బడ్జెట్లో 6.2% ఆరోగ్య సంరక్షణ కోసం ఖర్చు పెట్టాయి. నిజానికి 2020 నాటికే రాష్ట్రాలు తమ బడ్జెట్లో కనీసం 8% ఆరోగ్య సంరక్షణకు ఖర్చు చేయాలని జాతీయ ఆరోగ్య విధానం 2017 సిఫార్సు చేసింది. కానీ 2025- 26 నాటికి కేవలం 3 రాష్ట్రాలు మాత్రమే ఆరోగ్యానికి తమ బడ్జెట్లో 8 శాతం కంటే ఎక్కువ నిధులు కేటాయించాయి. ప్రపంచ వ్యాప్తంగా సుమారు 200 కోట్ల మంది ఆరోగ్య సంరక్షణ ఖర్చులను ఎదుర్కొంటున్నారు ఇందుకు కారణం బలమైన ఆర్థిక అసమానతలు. సృష్టిలోని అన్ని సంపదలకన్నా ఆరోగ్యం గా జీవించడమే అసలైన సంపద. ఆర్థికంగా ఎంత ఉన్నత స్థితిలో ఉన్నా ఆరోగ్యం ఉన్నతంగా లేనప్పుడు ఆ సంపద ఉన్నా లేనట్లే. ఉన్నవారికీ, లేనివారికీ కావలసిన ఏకైక సంపద ఆరోగ్యం మాత్రమే. అందుకే ఆరోగ్యమే మహాభాగ్యం అన్నా రు. ఈ నేల మీద విద్య, ఆరోగ్యం అనే రెండు అంశాలు ఎం తో ప్రాశస్త్యం గలవి. అందుకే ప్రభుత్వాలు ఎన్ని అడ్డంకులు ఎదురైనా ఉచిత వైద్యం, ఉచిత విద్య అందరికీ అందేటట్లు చూసినప్పుడు ఆరోగ్య ప్రపంచాన్ని చూడవచ్చు. అలా కానీ ఎడల ప్రపంచ ఆరోగ్య దినాలను రోజూ జరుపుకున్నా ఫలితం నామ మాత్రమే. ప్రభుత్వం ఆరోగ్యంపై ప్రజలకు నిత్యం అవగాహన కల్పిస్తూ తుల పట్ల జాగరుకుతతో ఉండేటట్లు చూడాలి. ప్రభుత్వాలు ప్రజలను చైతన్యవంతులను చేయనంతవరకు ఎన్ని ప్రయోజనాలు చేకూర్చిన నిష్ప్రయోజనమే.

# సురక్షిత మాతృత్వ, లింగ నిర్ధారణ నిరోధక చట్టంపై వర్క్ షాప్





**ములుగు జిల్లా, ఏప్రిల్ 08 (తీన్మార్ న్యూస్):** ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో హెల్త్ – వీక్ లో భాగంగా బుధవారం ములుగు జిల్లా కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్లో సురక్షిత మాతృత్వ మరియు లింగ నిర్ధారణ నిరోధక చట్టం గురించి వర్క్ షాప్ నిర్వహించడం జరిగింది. ఈ వర్క్ షాప్ లో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ గోపాల్ రావు మాట్లాడుతూ ముందస్తుగానే ప్రమాద సూచికలు ఉన్న గర్భిణీ స్త్రీలను గుర్తించి, దానికి అనుగుణంగా ప్రత్యేకమైన వైద్య సేవలు అందిస్తే మాతృ మరణాలు మరియు శిశు మరణాలను తగ్గించవచ్చునని, లింగ నిర్ధారణ పరీక్షలు ఎవరైతే నిర్వహిస్తారో అటువంటి ప్రైవేట్ హాస్పిటల్స్ రిజిస్ట్రేషన్ రద్దు చేయబడుతుందని చట్టరీత్య వారు శిక్షింపబడతారని వివరించారు. గర్భిణీ స్త్రీనీ మూడు వారాలలోపే నమోదు చేసుకొని, క్రమం తప్పకుండా గర్భిణీ పరీక్షలు నిర్వహించి, ప్రమాద సూచికలను గుర్తించి, రక్తహీనతలు ఉన్నట్లయితే ఐరన్ మాత్రలతో పాటు పోషకాహారాన్ని అందించాలని, మధుమేహము, రక్తపోటు, థైరాయిడ్, మలేరియా, టీబి మొదలగు లక్షణాలు ఉన్నట్లయితే క్రమం తప్పకుండా నిపుణులైన స్త్రీల వైద్య నిపుణులచే పరీక్షలను నిర్వహించి, వారి సూచన మేరకు క్రమం తప్పకుండా మందులను వాడినట్లయితే తల్లి మరణాలకు మరియు శిశు మరణాలు సంభవించకుండా సుఖప్రసవము అవుతుందని తెలిపారు. అత్యవసర సమయాలలో 108 వాహనాలను మరియు గర్భిణీ పరీక్షలకు 102 వాహనాలను కూడా ఉపయోగించుకోవాలని తెలిపారు. గర్భిణీ స్త్రీలకు గ్రామాలలో అంగన్వాడి ద్వారా అందించే పోషకాహార కార్యక్రమాలలో మరియు ఉప కేంద్రాలలో చేసే గర్భిణీ పరీక్షల సమయాలలో పోషకాహార వ్యాధినిరోధక టీకాలపోషకాహర ప్రాముఖ్యతలను వివరించి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. అటు తర్వాత గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ సూపరిండెంట్ డాక్టర్. చంద్రశేఖర్ మాట్లాడుతూ కుటుంబ నియంత్రణ కార్యక్రమము యొక్క ప్రాముఖ్యతను వివరిస్తూ కుటుంబ నియంత్రణలో శాశ్వత మరియు తాత్కాలిక పద్ధతులు ఉంటాయని, శాశ్వత పద్ధతులలో ప్రాసెక్టమి పురుషులకు ఆపరేషన్ చేస్తారని, ట్యూబెక్టమి ఆపరేషన్ స్త్రీలకు చేస్తారని, బిడ్డ బిడ్డకు ఎడం కొరకు తాత్కాలిక పద్ధతులైన ఓరల్ పిల్స్ అంత్ర ఇంజక్షన్లు ఇస్తారని వీటి ద్వారా తల్లి బిడ్డ ఆరోగ్యంగా ఉంటారని వివరించారు. జి జి హెచ్ స్త్రీ వైద్య నిపుణురాలు డాక్టర్. ఉషారాణి మాట్లాడుతూ ప్రమాద సూచికలు ఉన్న గర్భిణీ స్త్రీలను తగు సమయాలలో ఉన్నతశ్రేణి ఆసుపత్రులకు తరలించాలని, ముందే తగు ప్రణాళికలను ఆరోగ్య కార్యకర్తలు తయారు చేసుకోవాలని, అదేవిధంగా గుండె సంబంధించిన జబ్బులతో బాధపడుతున్న గర్భిణీ స్త్రీలను ముందస్తుగానే హాస్పిటల్కు రావాలని అప్పుడే ప్రమాదం నుండి రక్షించవచ్చునని వివరించారు. ప్రసూతి అనంతరం చేసే వైద్య సపర్యల గురించి డాక్టర్ నిరంజని వివరించారు. ఈ వర్క్ షాప్ కార్యక్రమంలో జిల్లా ప్రోగ్రాం అధికారులు డాక్టర్ శ్రీకాంత్ డాక్టర్ నాగ అనేష్ డాక్టర్ రంజిత్ మాస్ మీడియా అధికారి సంపత్ సూపర్వైజర్ వెంకట్ రెడ్డి అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్స్ ములుగు మెడికల్ కాలేజ్ విద్యార్థిని విద్యార్థులు మరియు నర్సింగ్ విద్యార్థినీలు పాల్గొన్నారు.

# జిల్లా ఆసుపత్రిలో అస్తవ్యస్త పరిస్థితులపై ఎమ్మెల్యే ఆగ్రహం





**జయశంకర్ భూపాలపల్లి జిల్లా, ఏప్రిల్ 08 (తీన్మార్ న్యూస్):** జిల్లా కేంద్రంలోని ప్రధాన ఆసుపత్రిలో నెలకొన్న అస్తవ్యస్త పరిస్థితులపై భూపాలపల్లి శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు ఆసుపత్రి సూపరింటెం డెంట్ పై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం ఆయనజిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తో కలిసి ఆసుపత్రిని సందర్శించి, అన్ని విభాగాలను సమగ్రంగా పరిశీలించారు. ఆసుపత్రిలోని క్యాజువలిటీ, ల్యాబ్, ఏం.ఆర్.ఐ, ఔట్ పేషెంట్ గదులు పరిశీలించి వైద్యసేవల గురించి అడిగి తెలుసుకున్నారు. క్యాజువాల్టీలో 6 మంచాలు మాత్రమే ఉన్నాయని అత్యవసరంగా ఒకే సమయంలో ఎక్కువ మంది రోగులు వచ్చినప్పుడు ఇబ్బందులు ఎదురవుతున్నాయని వైద్యులు తెలుపగా నూతనంగా 15 మంచలతో ఒక క్యాజువాల్టీ నిర్మాణం చేపడతామని ప్లానింగ్,అంచనాలు తయారు చేసి ఇవ్వాలని టి.జి.ఎం.ఐ.డి.సి అధికారులను ఆదేశించారు. అనంతరం ఆసుపత్రి ల్యాబ్ ను పరిశీలించి అన్ని రకాలైన పరికరాలు అందుబాటులో ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో పారిశుద్యం సరిగా లేకపోవడం, వార్డులు మరియు పరిసరాలు పరిశుభ్రంగా ఉండటం గమనించిన ఎమ్మెల్యే తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. రోగులకు అందాల్సిన ప్రాథమిక సౌకర్యాలు సరిగా లేకపోవడం పట్ల ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు.

అలాగే సిబ్బంది సమయపాలన పాటించకపోవడం, విధుల్లో నిర్లక్ష్యం ప్రదర్శించడం వంటి అంశాలపై కూడా ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆసుపత్రి నిర్వహణపై బాధ్యత వహిస్తున్న పర్యవేక్షకుడిని హెచ్చరించారు. ఆసుపత్రిలో పారిశుధ్యం, నిర్వహణ, సిబ్బంది సమయ పాలన మెరుగుపరచాలని ఆదేశించారు. రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించడం ప్రభుత్వ బాధ్యత అని, అందుకు అవసరమైన అన్ని చర్యలు తక్షణమే తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఆసుపత్రిలో పారిశుద్యాన్ని కట్టుదిట్టంగా అమలు చేయాలని, సిబ్బంది హాజరు, పనితీరుపై కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఇకపై ఇలాంటి నిర్లక్ష్యం కొనసాగితే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన పేర్కొన్నారు. అనంతరం ఆసుపత్రి ఆవరణలోని మహిళా క్యాంటీన్ ను పరిశీలించి రోగి బంధువులతో మాటాడారు. క్యాంటీన్ లో పరిశుభ్రత తో కూడిన నాణ్యమైన వంటకాలను అందించాలని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే క్యాంటీన్ లో టిఫిన్స్ రుచిచూశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బుర్ర కొమరయ్య, వైస్ చైర్మన్ అంబాల శ్రీనివాస్,అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ మధుసూదన్, ఆసుపత్రి పర్యవేక్షకులు డా రాజేంద్రప్రసాద్, వైద్య సిబ్బంది, స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టరేట్ లో జిల్లా గ్యాస్ విస్తరణ కమిటీ సమావేశం

వరంగల్ జిల్లా, ఏప్రిల్ 08 (తీన్మార్ న్యూస్): గురువారం కలెక్టరేట్ లో బుధవారం జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్యశారద అధ్యక్షతన జిల్లా గ్యాస్ విస్తరణ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మధ్యప్రాచ్య ప్రాంతంలో చోటుచేసుకుంటున్న పరిస్థితుల కారణంగా ఇంధన సరఫరాలో అంతరాయం ఏర్పడే అవకాశం ఉన్నదని, ముఖ్యంగా వాణిజ్య రంగంలో ఎల్పీజీ లభ్యతపై ప్రతికూల ప్రభావం పడే అవకాశం ఉందని తెలిపారు. ఈ నేపథ్యంలో పైపులైన్ ద్వారా సహజ వాయువు (గ్రాచీ+) సరఫరాను పెంచేందుకు జిల్లాలో గ్యాస్ డిస్ట్రిబ్యూషన్ నెట్‌వర్క్‌ను విస్తరించేందుకు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిందని చెప్పారు. జిల్లాలో మెగా నేచురల్ గ్యాస్ డిస్ట్రిబ్యూషన్ నెట్‌వర్క్ ద్వారా ఇప్పటికే నర్సంపేటలో, అలాగే వరంగల్ నగరంలోని కొన్ని ప్రాంతాల్లో గ్యాస్ పైప్లైన్ల ద్వారా సరఫరా జరుగుతోందని తెలిపారు. ఈ సేవలను మరింత విస్తరించేందుకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో సహకరించాలని కలెక్టర్ సూచించారు. ప్రత్యేకంగా వరంగల్ నగరంలోని కాలనీల్లో ముందస్తు ప్రణాళికతో గ్యాస్ పైప్లైన్ వ్యవస్థను అభివృద్ధి చేసి, సిఎన్జీ మరియు పిఎన్జీ గ్యాస్ సరఫరా అందుబాటులోకి తీసుకురావడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, ఎస్సీఆర్ఎస్సీ రాఘవరెడ్డి, డీపిఓ కల్పన, జీఎం ఇండస్ట్రీస్ నరసింహమూర్తి, జిల్లాపౌర సరఫరాల అధికారి కిష్టయ్య, మెగా గ్యాస్ పైప్లైన్ కంపెనీ మేనేజర్ కిషోర్,అసోసియేట్ మేనేజర్ హరి, నర్సంపేట, వర్ధన్నపేట కమిషనర్లు, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## సేఫ్ మదర్ డే కార్యక్రమం ఘనంగా నిర్వహణ

**కరీంనగర్ :** ప్రజాపాలన ప్రగతి పథకాలలో భాగంగా సేఫ్ మదర్ డే కార్యక్రమం కరీంనగర్ ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి జీజీహెచ్ లో ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన అదనపు కలెక్టర్ డాక్టర్ అశ్విని తానాజీ మరియు జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ వెంకటరమణ పాల్గొన్నారు. అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ. గర్భిణీ స్త్రీల ఆరోగ్య సంరక్షణ ప్రతి కుటుంబం మరియు సమాజం యొక్క బాధ్యత అని పేర్కొన్నారు. తల్లి ఆరోగ్యం బాగుంటేనే ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని తెలిపారు. జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి మాట్లాడుతూ. గర్భిణీలు గర్భధారణ సమయంలో నిర్దిష్టంగా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని, సమతుల్య పోషకాహారం తీసుకోవాలని, వైద్యుల సూచనలు పాటించాలని సూచించారు. ప్రభుత్వము గర్భిణీ స్త్రీల మరియు శిశువుల ఆరోగ్య రక్షణ కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తోందని, ప్రజలు వాటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా ఆసుపత్రి వైద్యులు డాక్టర్ పద్మజ మాట్లాడుతూ. గర్భిణీలకు సురక్షిత మాతృత్వం, ప్రసూతి ముందు మరియు తరువాత తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ వీరారెడ్డి,డి డబ్ల్యు ఓ. సరస్వతి,పిఓఎం హెచ్ న్ డాక్టర్ సన, వైద్యులు, నర్సింగ్ సిబ్బంది, గర్భిణీ స్త్రీలు, తల్లులు మరియు ఇతర ఆరోగ్య శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## ఫామ్ఆయిల్ తోటను సందర్శించిన మాజీ రెడ్కో చైర్మన్ సతీష్ రెడ్డి



**గోవిందరావుపేట, ఏప్రిల్ 08 (తీన్మార్ న్యూస్):** బుధవారం గోవిందరావుపేట మండలం రాంనగర్ గ్రామ మాజీ సర్పంచ్ మోహన్ రాథోడ్ ఫామాయిల్ తోటను గుర్తుతెలియని వ్యక్తులు నిప్పంటించడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న మాజీ రెడ్కో చైర్మన్ వై సతీష్ రెడ్డి మరియు బి ఆర్ ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ జిల్లా నాయకులు భూక్య జంపన్న మరియు ములుగు రైతుబంధు మాజీ కోఆర్డినేటర్ పిన్నింటి మధుసూదన్ రెడ్డి, పామాయిల్ ని పరిశీలించగా, పామాయిల్ తోటలోని డ్రిప్పు పైపులు మోటార్ స్టార్టర్లు మరియు మొక్కలు కాలిపోవడం జరిగింది. వై సతీష్ రెడ్డి మాట్లాడుతూ సదరు రైతుకు బీ ఆర్ ఎస్ పార్టీ ఎల్లవేళలా తోడు ఉంటుందని భరోసా ఇచ్చారు. అలాగే పామాయిల్ కు నిప్పంటించిన దుండగులను పోలీసులు కఠినంగా శిక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ మహేష్ నాయక్, ఎన్.రవి కిరణ్, దుంపలగూడెం సర్పంచ్ సీతారాం నాయక్గారు, ఉట్ల పృథ్వి రాజ్ మండల సోషల్ మీడియా కన్వీనర్, వార్డ్ నెంబర్ అమర్ సింగ్, సూరినేని రవి చందు మౌనిక, బి ఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు అజ్మీర సమ్మయ్య, బొల్లం శివ, శేఖర్, లింగారెడ్డి, మేకల శేఖర్, ప్రశాంత్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## మెడికల్ కాలేజీకి అకాడెమిక్ ఎక్సలెన్స్ అవార్డు




**మహబూబాబాద్ జిల్లా, ఏప్రిల్ 08 (తీన్మార్ న్యూస్):** మహబూబాబాద్ జిల్లాలోని ప్రభుత్వ మెడికల్ కాలేజీ మరో విశిష్ట గౌరవాన్ని అందుకుంది. 2వ ఎంబీబీఎస్ పరీక్షల్లో అత్యుత్తమ ఫలితాలు సాధించి, మొత్తం పాసింగ్ శాతంలో రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకు మహబూబాబాద్ మెడికల్ కాలేజీకి అకాడెమిక్ ఎక్సలెన్స్ అవార్డు లభించింది. ఈ అవార్డును రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనరసింహ చేతుల మీదుగా కాలేజీ ప్రిన్సిపాల్ వెంకట్ లకావత్ స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్‌ను మంత్రి అభినందిస్తూ, విద్యా ప్రమాణాలను మరింత మెరుగుపర్చాలని సూచించారు. కాలేజీ విద్యార్థులు సాధించిన ఈ విజయానికి అధ్యాపకులు, సిబ్బంది కృషి ప్రధాన కారణమని ప్రిన్సిపాల్ తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి ప్రతిభను కొనసాగించేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు.ద

## సర్వర్ ఉద్యమ స్ఫూర్తిని కొనసాగిద్దాం



**ములుగు, 08 ఏప్రిల్ (తీన్మార్ న్యూస్):** ఎంసీపీఐ(యూ) పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గోనె కుమారస్వామి, జిల్లా కార్యదర్శి గుండెబోయిన చంద్రయ్యలు మాట్లాడుతు (ములుగు) మల్లంపల్లిలో నిరుపేదల భూ హక్కుల కోసం, పేదరిక నిర్మూలన, సమానత్వం కోసం ఉద్యమించి ప్రాణ త్యాగం చేసిన ఎంసీపీఐ (యూ) నేత కామ్రేడ్ ఎండి. సర్వర్ ఆశయాలతో పాటు ఉద్యమ స్ఫూర్తిని కొనసాగిద్దామని ఎంసీపీఐ (యూ) రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గోనె కుమారస్వామి, జిల్లా కార్యదర్శి గుండెబోయిన చంద్రయ్య అన్నారు. పీడిత ప్రజల అభ్యున్నతికై పోరాడిన ఉద్యమనేత కామ్రేడ్ ఎండి సర్వర్ 39వ వర్ధంతి సందర్భంగా బుధవారం మల్లంపల్లి మండలం రామచంద్రపురం గ్రామంలో ఆయన స్మారక స్థూపం వద్ద ఎంసీపీఐ (యూ) పార్టీ నేతలు, కుటుంబ సభ్యులు, గ్రామస్తులు కలిసి, జెండా ఎగరవేసి, పూలమాలలతో ఘన నివాళులర్పించారు. అనంతరం కుమారస్వామి, చంద్రయ్య మాట్లాడుతూ అణగారిన వర్గాల, సాయుధ రైతాంగ ప్రజల కోసం త్యాగధనుడు యం.డి. సర్వర్ చేసిన సేవలు మరువలేనివని, పేదరిక నిర్మూలనకు కోసం నిరంతరం ఉద్యమించిన సర్వర్ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా చిరస్మరీనీయులుగా నిలిచారని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, ఎంసీపీఐ (యూ) సభ్యులు ఎన్ రెడ్డి హంసారెడ్డి, మాస సావిత్రి, కర్రు రాజిరెడ్డి, నీలం రవి, రాస రాజన్న, కొమురయ్య, గ్రామ పెద్దలు దొంతి రాంరెడ్డి, దొంతి ప్రతాప్ రెడ్డి, బేతి రాజిరెడ్డి,సాయిరెడ్డి,వీరారెడ్డి,లక్ష్మారెడ్డి, గ్రామస్థులు పాల్గొన్నారు.

## ఈవీఎం, వివి ప్యాట్లను భద్రత మధ్య ప్రత్యేక వాహనాల్లో తరలింపు



హనుమకొండ జిల్లా, ఏప్రిల్ 08 (తీన్మార్ న్యూస్): బుధవారం వరంగల్ ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డులోని ఈవీఎం గోదాముల నుండి హనుమకొండ జిల్లాకు సంబంధించిన ఈవీఎంలను, వివి ప్యాట్లను పటిష్ట భద్రత మధ్య హనుమకొండ సుబేదారి రెడ్ క్రాస్ వెనకాల నిర్మించిన జిల్లా ఈవీఎంల గిడ్డంగికి తరలించారు. ఈ తరలింపు ప్రక్రియను జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డులోని ఈవీఎం గోదాముల వద్ద ప్రత్యక్షంగా పర్యవేక్షించారు.

# అక్రమ ఇసుక రవాణాపై కరీంనగర్ పోలీసులు ఉక్కుపాదం



**కరీంనగర్ :** కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో అక్రమ ఇసుక రవాణా, నిల్వ మరియు విక్రయాలపై కఠిన చర్యలు కొనసాగుతున్నాయని పోలీస్ అధికారులు తెలిపారు. మార్చి నెలలో ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి 120 కేసులు నమోదు చేసి,139 వాహనాలను స్వాధీనం చేసుకుని,161 మంది నిందితులపై చర్యలు తీసుకున్నట్లు వెల్లడించారు.అక్రమ ఇసుక రవాణా కారణంగా ప్రభుత్వ ఆదాయానికి నష్టం కలగడమే కాకుండా, రోడ్డు భద్రత, పర్యావరణ సమతుల్యత, ప్రజా శాంతి భద్రతలపై ప్రతికూల ప్రభావం పడుతున్న నేపథ్యంలో కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ కఠినంగా వ్యవహరిస్తోందన్నారు.డివిజన్ వారీగా చర్యలుటౌన్ డివిజన్ పరిధిలో 15 కేసులు,12 వాహనాల స్వాధీనం,15 మంది నిందితులపై చర్యలు తీసుకున్నారు.రూరల్ డివిజన్ పరిధిలో అత్యధికంగా73 కేసులు,79 వాహనాల స్వాధీనం,98 మంది నిందితులపై కేసులు నమోదయ్యాయి.హుజురాబాద్ డివిజన్ పరిధిలో 32 కేసులు,48 వాహనాల స్వాధీనం,48 మంది నిందితులపై చర్యలు తీసుకున్నారు.పోలీస్ స్టేషన్ల వారీగా ముఖ్య గణాంకాలు:మార్చి నెలలోకరీంనగర్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో అత్యధికంగా 28 ఎఫ్ఐఆర్లు,36 వాహనాల స్వాధీనం,40 మంది నిందితులపై చర్యలు తీసుకున్నారు. జమ్మికుంట పోలీస్ స్టేషన్ పరిధిలో 15 కేసులు,24 వాహనాల స్వాధీనం,24 మంది నిందితులు నమోదు అయ్యారు.ఎల్ఎండీ కాలనీ పోలీస్ స్టేషన్ పరిధిలో 15 కేసులు నమోదయ్యాయి.మానకొండూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో 10 కేసులు,10 వాహనాలు,15 మంది నిందితులు గుర్తించబడ్డారు.కరీంనగర్-ఎఎ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో 9 కేసులు,6 వాహనాలు,9 మంది నిందితులపై చర్యలు తీసుకున్నారు.ఈ ఏడాది మార్చి వరకు సమగ్ర గణాంకాలు:2026 సంవత్సరంలో మార్చి నెల వరకు కమిషనరేట్ పరిధిలో మొత్తం 245 ఎఫ్ఐఆర్లు నమోదు చేయగా, 357 వాహనాలను స్వాధీనం చేసుకుని, 422 మంది నిందితులపై కేసులు నమోదు చేసినట్లు సీపీ తెలిపారు.డివిజన్ వారీగా:టౌన్ డివిజన్: 24 కేసులు,27 వాహనాలు, 32 నిందితులురూరల్ డివిజన్: 139 కేసులు, 203 వాహనాలు, 241 నిందితులు, హుజురాబాద్ డివిజన్: 82 కేసులు, 127 వాహనాలు, 149 నిందితులు, పోలీసుల హెచ్చరికఅక్రమంగా ఇసుక తవ్వకం, రవాణా, నిల్వ, విక్రయాల్లో పాల్గొనే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు. ఇలాంటి అక్రమ కార్యకలాపాలపై ప్రజలు సమాచారం అందించాలని, సమాచారదాతల వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు.సీపీ సందేశంఅక్రమ ఇసుక రవాణా వల్ల ప్రభుత్వ ఆదాయానికి నష్టం కలగడమే కాకుండా పర్యావరణానికి కూడా తీవ్ర నష్టం జరుగుతుంది. ఇలాంటి కార్యకలాపాలను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించము. సంబంధిత పోలీస్ స్టేషన్ల పరిధిలో తనిఖీలు, నిఘా మరింత కట్టుదిట్టం చేయాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చాం అని పోలీస్ కమిషనర్ తెలిపారు.

# కర్రెగుట్టలు మావోయిస్టుల రహిత ప్రాంతం

### అభివృద్ధి భద్రతే లక్ష్యం: డిజిపి శివధర్ రెడ్డి



**హైదరాబాద్ :** ప్రకృతి సౌందర్యానికి నిలయమైన ములుగు జిల్లాలోని కర్రెగుట్టల ప్రాంతం ఇప్పుడు మావోయిస్టుల ప్రభావం లేని ప్రశాంత ప్రాంతంగా అవతరించిందని రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ బి. శివధర్ రెడ్డి వెల్లడించారు. జిల్లాలో పర్యటించిన ఆయన పామునూరు వద్ద పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసి గిరిజన ప్రాంతాల అభ్యున్నతికి ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు.ఈ సందర్భంగా డిజిపి మాట్లాడుతూ.కర్రెగుట్టలపై మావోయిస్టుల ప్రభావం పూర్తిగా శూన్యమైందని, ప్రభుత్వం మరియు పోలీసు యంత్రాంగం ఎల్లవేళలా గుత్తికోయ ప్రజలకు అండగా ఉంటూ వారి సామాజిక, ఆర్థిక అభివృద్ధికి కృషి చేస్తుందని భరోసా ఇచ్చారు. ప్రజల ఉపాధి అవకాశాలను పెంచే దిశగా పామునూరుకు చెందిన ఏడు కుటుంబాల ఉమ్మడి జీవనోపాధి కోసం ఒక ఆటో, ఒక ద్విచక్ర వాహనాన్ని అందజేయడంతో పాటు వారికి అవసరమైన నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు.అటవీ సంపద, ప్రకృతి అందాలతో అలరారుతున్న కర్రెగుట్టలను పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయాలని ప్రభుత్వం సంకల్పించిందని ఆయన తెలిపారు. పర్యాటకులకు పూర్తి భద్రత కల్పించే లక్ష్యంతో పోలీస్ ఔట్‌పోస్ట్ నిర్మాణానికి శ్రీకారం చుట్టినట్లు వెల్లడించారు. పాలనలో పారదర్శకత మరియు వేగవంతమైన అభివృద్ధి కోసం అటవీ, రెవెన్యూ, సీఆర్పీఎఫ్ మరియు పోలీస్ శాఖల మధ్య సమన్వయాన్ని పెంచేందుకు ప్రత్యేక సమన్వయ కేంద్రాన్ని కూడా ప్రారంభించారు.అనంతరం వెంకటాపురం పోలీసుల ఆధ్వర్యంలో నిర్వహించిన రోడ్డు భద్రతా వారోత్సవాల్లో భాగంగా "అరైవ్ అలైవ్" అవగాహన కార్యక్రమానికి డిజిపి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సుమారు 3,000 మంది పాల్గొన్న ఈ సభలో ఆయన మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నిబంధనలను తప్పకుండా పాటించాలని, ప్రాణాల కంటే విలువైనది మరేదీ లేదని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా 200 మంది వాహనదారులకు హెల్మెట్లను పంపిణీ చేసి, పోలీసు శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ప్రారంభించి వారి ఆరోగ్య భద్రతపై ఆరా తీశారు.డిజిపి బి. శివధర్ రెడ్డి పామునూరులోని సీఆర్పీఎఫ్ 39వ బెటాలియన్ ఫార్వర్డ్ ఆపరేటింగ్ బేస్‌ను సందర్శించి అక్కడ విధుల్లో ఉన్న జవాన్లతో ముఖాముఖి మాట్లాడారు. మారుమూల ప్రాంతాల్లో వారు అందిస్తున్న సేవలు అభినందనీయమని ప్రశంసించారు. కర్రెగుట్టలు వంటి కొండ ప్రాంతాల్లో వ్యూహాత్మక పట్టు సాధించడానికి మరియు ప్రాంతాన్ని మావోయిస్టు రహితంగా కొనసాగించడానికి రాష్ట్ర పోలీస్ మరియు సీఆర్పీఎఫ్ బలగాల మధ్య నిరంతర సమన్వయం అవసరమని ఆయన స్పష్టం చేశారు.జిల్లా ఎస్పీ సుధీర్ ఆర్ కేకన్ సమన్వయంలో జరిగిన ఈ కార్యక్రమాల్లో పీసీసీఎఫ్ సువర్ణ, గ్రేహౌండ్స్ అదనపు డిజిపి అనిల్ కుమార్, ఎస్ఐబి ఐజిపి సుమతి, సీఆర్పీఎఫ్ ఐజీ విక్రమ్, ఏటూరునాగారం ఏఎస్పీ మనన్ భట్ తదితరులు పాల్గొన్నారు.

# యాసంగి సీజన్ వరి ధాన్యం కొనుగోళ్లు వెంటనే ప్రారంభించాలి




**సిద్దిపేట :** యాసంగి సీజన్ వరి ధాన్యం కొనుగోళ్లు వెంటనే ప్రారంభించాలని జిల్లా కలెక్టర్ కె. హైమావతి అధికారులను ఆదేశించారు. బుధవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని కాన్ఫరెన్స్ హాల్ నుండి నిర్వహించిన జూమ్ సమావేశంలో కలెక్టర్ రబీ సీజన్ 2025-26 వరి కొనుగోలు ఏర్పాట్లపై ఆర్డీవోలు,సివిల్ సప్లై, మెప్మా, డిఆర్డీఏ,తహసీల్దార్లు, డిసిఓ, డిఏఓ, డీఎం మార్కెటింగ్ తదితర అధికారులకు సమగ్ర దిశానిర్దేశం చేశారు.జిల్లాలో ఈ రబీ సీజన్‌లో అంచనాలకు మించి ధాన్యం వచ్చే అవకాశం ఉన్నందున కొనుగోలు కేంద్రాలను పూర్తిస్థాయిలో సిద్ధం చేయాలని సూచించారు. ప్రతి మండలంలో తహసీల్దార్లు, ఎంపిడిఓలు, ఏపిఎం, మహిళ సమాఖ్య ఓపిఓలు, మార్కెటింగ్, అగ్రికల్చర్ అధికారులతో సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకొని కొనుగోలు ప్రక్రియను సమర్ధవంతంగా నిర్వహించేందుకు ముందస్తు సమావేశాలు నిర్వహించాలని ఆదేశించారు.జిల్లాలోని 421 కొనుగోలు కేంద్రాల్లో గన్ని బ్యాగులు, తేమ కొలిచే యంత్రాలు, తాలు తీసే యంత్రాలు, టార్పాలిన్ షీట్లు, బ్లోయర్లు, తాగునీటి సదుపాయం, టెంట్లు, విద్యుత్ కనెక్షన్, వేయింగ్ మిషన్లు, కార్మికులు తదితర అన్ని సౌకర్యాలు కల్పించాలని సూచించారు. ప్రతి కేంద్రాన్ని సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధుల సమక్షంలో ప్రారంభించాలని తెలిపారు.మార్కెట్ గోదాముల్లో అందుబాటులో ఉన్న ఖాళీ స్థలాన్ని గుర్తించి నిల్వ సదుపాయాలు కల్పించాలని, అవసరమైతే కాటన్ మిల్లులను కూడా వినియోగించుకోవాలని డీఎం మార్కెటింగ్‌ను ఆదేశించారు.కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే గోదాములకు తరలించేలా సమగ్ర కార్యాచరణ ప్రణాళిక రూపొందించి ఎక్కడా సమస్యలు తలెత్తకుండా చూడాలని సివిల్ సప్లై, డీఎం సివిల్ సప్లై మరియు సంబంధిత శాఖల అధికారులను కలెక్టర్ ఆదేశించారు.ఈ సమావేశంలో డి సివిల్ సప్లై తనూజ, డీఎం సివిల్ సప్లై అధికారి గోపీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## బంజారా లేక్ కబ్జాకు గురి అవుతుందని ఎమ్మెల్యే ఫిర్యాదు

**హైదరాబాద్:** బంజారా హిల్స్ రోడ్ నెంబర్ 1 లోని బంజారా హోటల్ పక్కన ఉన్న చెరువు కబ్జా కు గురి అవ్వుతుందని స్థానిక ఎమ్మెల్యే దానం నాగేందర్, స్థానికులు ఫిర్యాదు మేరకు హైడ్రా కమీషనర్ రంగనాథ్, స్థానిక ఎమ్మెల్యే దానం నాగేందర్ లు చెరువు పరిసర ప్రాంతాలను పర్యటించారు. ఈ సందర్భంగా హైడ్రా కమీషనర్ రంగనాథ్ మాట్లాడుతూ బంజారా లేక్ గా ప్రసిద్ధి గాంచిన ఈ చెరువు పూర్తిగా కలుషితం అవడమే కాకుండా కబ్జా లకు గురివుతుందని స్థానిక ఎమ్మెల్యే దానం, కాలనీ వాసులు ఫిర్యాదు చేశారన్నారు.ఈ చెరువు గతంలో నలభై ఏళ్ల క్రితం స్వచ్ఛమైన నీటితో ఉండేదని, ప్రస్తుతం దుర్గంధంతో అత్యంత దయనీయస్థితిలో ఉందన్నారు.ఈ చెరువు ఎఫ్ టి ఎల్ పరిధిలో పలు భవనాలు నిర్మాణం అయ్యాయని తెలిపారు.చెరువు పక్కన ఉన్న ఆలయంలో పండగలు జరుపుకునే పరిస్థితి లేదని, ఎఫ్ టి ఎల్ పరిధిలో రోడ్డు వేసి అన్యాక్రాంతం చేశారని స్థానికులు ఫిర్యాదు చేశారన్నారు.వీరి ఫిర్యాదు పై ఎంక్వయిరీ చేసిన పిదప తగిన చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. ఎమ్మెల్యే దానం నాగేందర్ మాట్లాడుతూ మంచి నీటితో పలు కాలనీ వాసులు ఈ చెరువు నీటిని గతంలో వాడుకునే వారని,ఇదే చెరువులో బతుకమ్మ, వినాయక నిమజ్జనాలు కూడా జరిగేవని, చుట్టు ప్రక్కన ఉన్న అన్ని కమర్షియల్ భవనాల సీవరేజ్ పైపుల నుండి కలుషిత జలాలు ఈ చెరువులో చేరడం వలన దుర్గంధ భరితంగా మారిందన్నారు.ఇలానే నగరంలో మరి కొన్ని చెరువులు, స్థలాలు కబ్జాకు గురి అయిన వాటి గురించి హైడ్రా కు ఫిర్యాదు చేశామన్నారు. ఈ చెరువు కబ్జా విషయమై ఫిర్యాదు చేసిన తక్షణమే స్పందించిన హైడ్రా కమీషనర్ రంగనాథ్ కు ధన్యవాదాలు తెలిపారు.

## అక్రమ గుడుంబా తయారీపై పోలీసుల మెరుపు దాడి





**భూపాలపల్లి, ఏప్రిల్ 08 (తీన్మార్ న్యూస్):** జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్, ఐపిఎస్ ఆదేశాల మేరకు భూపాలపల్లి జిల్లా మల్హర్ రావు మండలం కొయ్యూరు పోలీస్‌లు అక్రమ గుడుంబా తయారీపై ప్రత్యేక దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో భాగంగా మల్హర్ మండలం కొండంపేట గ్రామానికి చెందిన కొరకాని సమ్మయ్య (40) అక్రమంగా గుడుంబా తయారు చేస్తుండగా పట్టుబడ్డాడు. అతని వద్ద నుండి 20 లీటర్ల గుడుంబా స్వాధీనం చేసుకొని, సుమారు 600 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం చేశారు. అలాగే అదే గ్రామానికి చెందిన చీర్ల రాజేశ్వరి (50) గుడుంబా తయారు చేస్తుండగా పట్టుబడింది. ఆమె వద్ద నుండి 10 లీటర్ల గుడుంబా స్వాధీనం చేసుకొని, సుమారు 50 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం చేశారు. ఈ ఇద్దరిపై కేసులు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. అక్రమ గుడుంబా తయారీ మరియు విక్రయాలపై కఠిన చర్యలు కొనసాగుతాయని హెచ్చరించారు. కొయ్యూరు ఎస్ఐ నరేష్ మాట్లాడుతూ, ప్రజలు ఇలాంటి అక్రమ కార్యకలాపాలపై సమాచారం అందించి పోలీసులకు సహకరించాలని కోరారు.

## కమాండ్ కంట్రోల్ సెంటర్ ప్రారంభించిన జిల్లా ఎస్పీ



**జయశంకర్ భూపాలపల్లి జిల్లా, ఏప్రిల్ 08 (తీన్మార్ న్యూస్):** భూపాలపల్లి జిల్లా పోలీస్ కార్యాలయంలో కమాండ్ కంట్రోల్ సెంటర్‌ను జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ ఐపీఎస్ ప్రారంభించారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ఏర్పాటు చేసిన ఈ కేంద్రం ద్వారా జిల్లాలో నేర నియంత్రణ, పర్యవేక్షణ మరింత సమర్థవంతంగా నిర్వహించబడనుంది. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ టెక్నాలజీ వినియోగంతో పోలీసింగ్‌ను మరింత బలోపేతం చేసి ప్రజలకు మెరుగైన భద్రత అందించడమే లక్ష్యమని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా సీసీ కెమెరాల మానిటరింగ్ ఈ కేంద్రం ద్వారా నిర్వహించబడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ నరేష్ కుమార్, వెల్ఫేర్ ఆర్ ఐ సంతోష్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## పీఏడీపై డయాబెటిస్ బాధితులకు అవగాహన అవసరం : డాక్టర్ శ్రీకాంత్ రాజు

**మంచిర్యాల అర్బన్ :** డయాబెటిస్ రోగుల్లో కాళ్లకు రక్తప్రసరణ తగ్గడం (పీఏడీ) పై అవగాహన అత్యవసరమని సీనియర్ కన్సల్టెంట్, ఎండోవాస్కులర్ సర్జన్, క్లీనికల్ డైరెక్టర్ డాక్టర్ ఎస్ శ్రీకాంత్ రాజు అన్నారు. బుధవారం మంచిర్యాలలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. డయాబెటిస్ ఉన్న వారిలో పెరిఫెరల్ ఆర్టీరియల్ డిసీజ్ (పీఏడీ) సమస్య వేగంగా పెరుగుతోందని వెల్లడించారు. డయాబెటిస్ రోగుల్లో ఈ సమస్య తీవ్రంగా ఉండి, చిన్న గాయాలు కూడా మానకుండా పుండ్లుగా మారే ప్రమాదం ఉందన్నారు. నరాల సమస్య కారణంగా కొందరిలో నొప్పి తెలియకపోవచ్చని హెచ్చరించారు. నడిచేటప్పుడు కాళ్లలో నొప్పి, కాళ్లు త్వరగా అలసిపోవడం, పాదాలు చల్లగా ఉండటం, మానని గాయాలు, వేళ్లు నల్లబడటం వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచించారు. సకాలంలో కాళ్ల రక్తపోటు పరీక్ష, డాప్లర్ స్కాన్ వంటి పరీక్షలు చేయించుకోవడం ద్వారా సమస్యను ముందే గుర్తించి చికిత్స చేయవచ్చన్నారు. డయాబెటిస్ రోగులు రక్త చక్కెరను కట్టుదిట్టంగా నియంత్రించుకోవాలని, పొగతాగడం పూర్తిగా మానాలని, అవసరమైతే మందులు లేదా యాంజియోప్లాస్టీ వంటి చికిత్సలు అందుబాటులో ఉన్నాయన్నారు. ప్రతి రోజు పాదాలను పరిశీలించడం, గాయాలను నిర్లక్ష్యం చేయకుండా వెంటనే వైద్య సలహా తీసుకోవడం ముఖ్యమని వివరించారు. ముందస్తు అవగాహన, సకాలంలో చికిత్సతో కాలు కోల్పోయే ప్రమాదాన్ని పూర్తిగా నివారించవచ్చని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో మార్కెటింగ్ మేనేజర్ నవీన్ కుమార్ పాలకుర్తి పాల్గొన్నారు.

## కోహెడ అంగన్వాడి 2 కేంద్రంలో ఆరోగ్యలక్ష్మి కమిటీ సమావేశం

### ముఖ్య అతిథిగా హాజరైన సర్పంచ్ బందెల సుజాత

**కోహెడ :** సిద్దిపేట జిల్లా కోహెడ మండల కేంద్రంలోని అంగన్వాడి 2 కేంద్రంలో ఆరోగ్యలక్ష్మి సమావేశాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చైర్ పర్సన్ గా సర్పంచ్ బందెల సుజాత-బాలకిషన్ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సమావేశాన్ని ఉద్దేశించి సర్పంచ్ బందెల సుజాత మాట్లాడుతూ. గర్భిణీ స్త్రీలు బాలింతలు ఎలాంటి పోషక ఆహార లోపాలు లేకుండా ఉండాలంటే ప్రతి ఒక్కరూ రాష్ట్ర ప్రభుత్వ అమలు చేస్తున్నటువంటి ఆరోగ్యలక్ష్మి పథకాన్ని వినియోగించుకోవాలని సమయానికి వచ్చి ఆరోగ్య లక్ష్మి పథకాన్ని గర్భణీలు బాలింతలు వినియోగించుకోవాలని కోరారు. తర్వాత పిల్లలకు అన్న ప్రసన్న నిర్వహించడం జరిగింది. తర్వాత అంగన్వాడి కేంద్రం నుండి ప్రైమరీ స్కూల్ కి వెళ్తున్నటువంటి ముగ్గురు విద్యార్థినులకు పోగ్రాస్ కార్డులు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో కోహెడ గ్రామ సర్పంచ్ బందెల సుజాత, అంగన్వాడి కేంద్రం 2 టీచర్ జి. విజయ, ఆయా బందెల లక్ష్మి, ఆరోగ్యలక్ష్మి కమిటీ సభ్యుడు సామాజిక కార్యకర్త డా.వేల్పుల శంకర్, టీచర్ దర్శనాల నారాయణ, సిఏ హేమలత, ఆశా వర్కర్ కొంకటి అశ్విని, విద్యార్థిని విద్యార్థులు గర్భిణీ స్త్రీలు బాలింత లు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# బిజినెస్

## రెపో రేటు యథాతథం

## ఈఎంఐలపై ఉపశమనం లేదు




రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బిఐ) కీలక నిర్ణయం తీసుకుంది. దేశంలో వడ్డీ రేట్లను యథాతథంగా ఉంచుతూ రెపో రేటును 5.25 శాతం వద్ద కొనసాగించాలని ద్రవ్య విధాన కమిటీ నిర్ణయించింది. మధ్యప్రాచ్యం లో కొనసాగుతున్న సంక్షోభం ప్రపం చ ఆర్థిక వ్యవస్థను మాంద్యంలోకి నెడుతున్నప్పటికీ వడ్డీ రేట్లలో తగ్గింపు లేకపోవడం నిరాశ కలిగించింది. ఈ కమిటీకి ఆర్‌బిఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా నేతృత్వం వహిస్తున్నారు. ఈ నిర్ణయంతో గృహ రుణాలు, వ్యక్తిగత రుణాలపై ఈఎంఐలు తగ్గే అవకాశాలు తగ్గిపోయాయి. వడ్డీ రేట్లలో కోత కోసం ఎదురుచూస్తున్న సామాన్యులకు ఇది నిరాశ కలిగించే అంశంగా మారింది.కార్పొరేట్ ప్రయోజనాలను పరిరక్షించే కేంద్ర విధానాలు కొనసాగుతున్నప్పటికీ, సామాన్యుడి కుటుంబ బడ్జెట్‌పై ప్రభావం చూపే వడ్డీ భారాన్ని తగ్గించడంలో ఆర్‌బిఐ విఫలమవుతోంది. విదేశీ మార్కెట్లలో ఉన్న అనిశ్చితి భారత ఆర్థిక వ్యవస్థపై ప్రభావం చూపే అవకాశం ఉంది. రాబోయే నెలల్లో ద్రవ్యోల్బణం మరింత పెరిగే అవకాశం ఉంది. ఇక రూపాయి విలువ పడిపోకుండా నియంత్రించడం కూడా ఆర్‌బిఐ ప్రధాన లక్ష్యంగా కనిపిస్తోంది. అదే సమయంలో ద్రవ్యోల్బణాన్ని 2 నుంచి 6 శాతం పరిధిలో (4 శాతం లక్ష్యంతో) నియంత్రించడానికి చర్యలు కొనసాగుతున్నాయి.

## ఐపీఓ అనుమతుల చెల్లుబాటు

## గడువు పొడిగించిన సెబీ




తొలి పబ్లిక్ ఆఫర్ (ఐపీఓ)ల నిర్వహణకు ఇచ్చిన అనుమతుల చెల్లుబాటు గడువును సెప్టెంబరు 30 వరకు సెబీ పొడిగించింది. పశ్చిమాసియా ఉద్రిక్తతల వల్ల, మార్కెట్లు ఒడుదొడుకులకు లోనవుతుండటంతో పలు కంపెనీలు పబ్లిక్ ఇష్యూలను వాయిదా వేయాలని యోచిస్తున్నాయి. సెబీ తీసుకున్న తాజా నిర్ణయంతో ఇలాంటి కంపెనీలకు ప్రయోజనం కలగనుంది. 2026 ఏప్రిల్ 1 నుంచి 2026 సెప్టెంబరు 30 మధ్య ముగియనున్న ఐపీఓ నిర్వహణ అనుమతుల చెల్లుబాటు సమయాన్ని, 2026 సెప్టెంబరు 30 వరకు పొడిగిస్తున్నట్లు సెబీ తెలిపింది. ఈ ఏడాది ఏప్రిల్ 1 నుంచి సెప్టెంబరు 30 మధ్య, కనీస ప్రజల వాటా నిబంధనలను పాటించాల్సిన గడువు ముగియనున్న కంపెనీలపైనా ఎలాంటి చర్యలు చేపట్టబోమని తెలిపింది. కొవిడ్-19 పరిణామాల సమయంలోనూ ఇదే తరహా ఉపశమన చర్యలను సెబీ చేపట్టింది. ప్రస్తుత నిబంధనల ప్రకారం.. సెబీ అనుమతులు లభించాక 12 లేదా 18 నెలల్లోగా పబ్లిక్ ఇష్యూను కంపెనీలు నిర్వహించాలి. పశ్చిమాసియా అనిశ్చితుల్లో మార్కెట్లు తీవ్ర ఒడుదొడుకులకు లోనవుతుండటంతో, కేపిటల్ మార్కెట్ల నుంచి నిధుల సమీకరణ, 25% కనీస ప్రజల వాటా నిబంధన పాటింపు విషయంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని సెబీకి పలువురు విన్నవించారు. దీనిని పరిగణనలోకి తీసుకుని, ఐపీఓ అనుమతుల చెల్లుబాటు గడువును పెంచాలని సెబీ నిర్ణయించింది.

# ఇండియాలో యూరియా సంక్షోభం



మధ్యప్రాచ్య యుద్ధం కారణంగా ఇంధన సరఫరాలో అంతరాయం ఏర్పడింది. దీని ప్రభావం ప్రపంచవ్యాప్తంగా ప్రతీ దేశం పైనా, ప్రతీ రంగం మీదా పడింది. భారత్‌లోనూ ఇదే పరిస్థితి కనబడుతోంది. దేశంలో ప్రధాన ఎరువైన యూరి యా కొరత ఏర్పడే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. మోడీ సర్కారుకు ముందు చూపు లోపిం చడం కారణంగానే ఈ పరిస్థితి ఎదురువుతో ందని వివరిస్తు న్నారు. అలాగే రైతులు యూరియా వినియోగం పెంచారనీ, పర్యవేక్షించాల్సిన యంత్రా ంగాలు ఏమీ పట్టనట్టు వ్యవహరిస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పరిస్థితి ఇలాగే కొనసాగితే దేశంలో యూరియా సంక్షోభం తీవ్రమై, అది ఆహార ఉత్పత్తిపై ప్రతికూల ప్రభావాన్ని చూపుతుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. కేంద్రంలోని మోడీ సర్కారు నిద్ర వీడి ప్రస్తుత సమస్యకు పరిష్కారం వెతకాలని సూచిస్తున్నారు. మధ్యప్రాచ్యంలో జరుగుతోన్న యుద్ధం కారణంగా ముడి చమురు ధరలు భారీగా పెరిగాయి. అలాగే ఎల్‌పీజీ కొరత ఏర్పడింది. చమురు, గ్యాస్ సరఫరాలో అంతరాయంతో పలు రంగాలు ప్రభావితమవుతున్నాయి. ముఖ్యంగా ఎల్ఎన్‌జీ సరఫరా తగ్గడంతో భారత్‌లో యూరి యా ఉత్పత్తి దెబ్బతింటుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఇక రైతులు ఎన్‌పీకే ఎరువుల సరైన నిష్పత్తిని పాటించడం లేదని అధికారులు చెప్తున్నారు. శాస్త్రీయంగా సరైన ఎరువు నిష్పత్తి 4:2:1 (నైట్రోజన్:ఫాస్పరస్:పొటాష్)గా ఉండాలి. ఇందులో నైట్రోజన్ భాగమే యూరియా. ఇది పంటలకు తక్షణ ఫలితాలు ఇస్తుంది కానీ దీర్ఘకాలంలో నేల సారాన్ని తగ్గిస్తుంది. యూరియాలో 46 శాతం నైట్రోజన్ ఉంటుంది. భారత్‌లో రైతులు అధిక దిగుబడుల కోసం యూరియాను ఎక్కువగా వాడుతున్నారు. సరైన నిష్పత్తి 4:2:1 కాగా.. ప్రస్తుతం ఇది సగటున 9:3:1కి పెరిగింది. అంటే ప్రతీ ఒక కిలో పొటాష్‌కు రైతులు 9 కిలోలకు పైగా నైట్రోజన్‌ను వాడుతున్నారు. కొన్ని రాష్ట్రాల్లో పరిస్థితి మరింత తీవ్రంగా ఉంది. ఉదాహరణకు, నాగాలాండ్‌లో 1కిలో పొటాష్‌కు 101 కిలోల నైట్రోజన్ వాడుతున్నారు. తెలంగాణలో ఇది 12.6 కిలోలుగా ఉంది. నిపుణులు చెప్తున్నదాని ప్రకారం.. రైతులు అధిక యూరియా వాడడం వల్ల నేల నాణ్యత తగ్గింది. దీంతో మరింత యూరియా అవసరం అవుతోంది. ఎల్ఎన్‌జీ సరఫరా తగ్గడంతో యూరియా ఉత్పత్తి తగ్గే ప్రమాదం ఉంది. అందుకే, నిపుణులు నైట్రోజన్ వినియోగాన్ని 9.3 కిలలో నుంచి 4 కిలోలకు తగ్గించాలని సూచిస్తున్నారు. అయితే ఇది అమలు చేయడం సులభం కాదనీ, ఎందుకంటే నేల ఇప్పటికే నైట్రోజన్‌పై ఆధారపడే స్థితికి చేరుకుందని వారు చెప్తున్నారు.

# భారతవృద్ధికి ముడి చమురు విఘాతం




పశ్చిమాసియాలో నెలకొన్న యుద్ధంతో భగ్గుమంటున్న చమురు మంట భారత వృద్ధి రేటుకు విఘాతాన్ని కల్పించనుందని అంతర్జాతీయ ఫైనాన్షియల్ దిగ్గజం మోర్గన్ స్టాన్లే హెచ్చరించింది. ముడి చమురు ధరలు ఒక్క త్రైమాసికం పాటు బ్యారెల్‌కు 150 డాలర్లకు చేరితే ఆర్థిక సంవత్సరం 2026-27లో భారత వృద్ధి 5.7 శాతానికి పడిపోయే ప్రమాదం ఉందని విశ్లేషించింది. కరోనా మహమ్మారి తర్వాత భారత్ నమోదు చేసే అత్యల్ప వృద్ధిరేటు ఇదే అవుతుందని మంగళవారం విడుదల చేసిన చేసిన నివేదికలో తెలిపింది. ప్రస్తుతం బ్రెంట్ క్రూడ్ ధర ఇప్పటికే 111 డాలర్ల పైనే కొనసాగుతుండటం.. ముఖ్యంగా హార్ముజ్ జలసంధి వద్ద నెలకొన్న ఉద్రిక్తతల నేపథ్యంలో ఈ అంచనాలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి. చమురు ధరల పెరుగుదల దేశ ఆర్థిక స్థిరత్వాన్ని కూడా తీవ్రంగా దెబ్బతీసే అవకాశం ఉంది. ఒకవేళ చమురు 150 డాలర్ల మార్కును తాకితే.. వినియోగదారుల ధరల సూచీ (సీపీఐ) ఆధారిత ద్రవ్యోల్బణం రిజర్వ్ బ్యాంక్ గరిష్ట పరిమితి అయిన 6 శాతం దాటిపోవచ్చని మోర్గాన్ స్టాన్లీ అంచనా వేసింది. దీనికి తోడు కరెంట్ అకౌంట్ లోటు (సీఏడీ) కూడా జీడీపీలో 3 శాతానికి పెరిగే ముప్పు ఉంది. సాధారణ పరిస్థితుల్లో బ్రెంట్ క్రూడ్ సగటున 95 డాలర్ల అంచనాతో భారత జీడీపీని గతంలోని 6.5 శాతం నుంచి 6.2 శాతానికి తగ్గించింది. అలాగే ద్రవ్యోల్బణం అంచనాను 5.1 శాతానికి పెంచడం గమనార్హం. ఈ వృద్ధి మందగమనానికి ప్రధానంగా మూడు కారణాలను నివేదిక విశ్లేషించింది. ఇంధనం, ముడి సరుకుల ధరలు పెరగడం వల్ల ఉత్పత్తి వ్యయం అధికమై తయారీ రంగంపై ప్రభావం పడుతుంది. రెండోది నిత్యావసర వస్తువుల ధరలు పెరగడం వల్ల సామాన్యుల కొనుగోలు శక్తి తగ్గి వినియోగం మందగిస్తుంది. ఇక మూడో కారణం అంతర్జాతీయంగా నెలకొన్న ఉద్రిక్తతల వల్ల ప్రభావిత ప్రాంతాలకు ఎగుమతులు తగ్గడం. వెరసి, ముడిచమురు ధరల పెరుగుదల భారత ఆర్థిక వ్యవస్థపై బహుముఖ ప్రభావం చూపే అవకాశం ఉందని మోర్గాన్ స్టాన్లీ స్పష్టం చేసింది.

## భారీగా తగ్గిన చమురు ధరలు



ఇరాన్‌పై తలపెట్టిన సైనిక దాడులను రెండు వారాల పాటు నిలిపివేస్తున్నట్లు అమెరికా అధ్యక్షుడు చేసిన ప్రకటనతో అంతర్జాతీయ మార్కెట్లపై తక్షణ ప్రభావం పడింది. గల్ఫ్ ప్రాంతంలో యుద్ధ భయాలు తాత్కాలి కంగా తొలగిపోవడంతో ముడి చమురు ధరలు భారీగా పడిపోయాయి. స్టాక్ మార్కెట్లు సానుకూలంగా స్పందిం చాయి. గత కొన్ని వారాలుగా హర్మూజ్ జలసంధి వద్ద నెలకొన్న ఉద్రిక్తతల కారణంగా పెరుగుతూ.. వచ్చిన ముడి చమురు ధరలు, ట్రంప్ ప్రకటనతో 100 డాలర్ల కంటే దిగువకు పడిపోయాయి. హర్మూజ్ జలసంధిని ఇరాన్ తిరిగి తెరవాలనే షరతుపై దాడులను నిలిపివేస్తున్నట్లు ట్రంప్ తన సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ట్రూత్ సోషల్' లో వెల్లడించారు. అమెరికా ప్రధాన సూచీల ఫ్యూచర్స్ 2 శాతానికి పైగా పెరిగాయి. ప్రపంచంలోని ఐదో వంతు చమురు రవాణాకు కీలకమైన హర్మూజ్ జలసంధిలో ఇరాన్ ఆంక్షలు విధించడంతో సరఫరాపై ఆందోళనలు పెరిగి ధరలు పెరిగాయి. తాజా పరిణామాలతో అమెరికా మార్కెట్లతో పాటు జపాన్ నిక్కీ, దక్షిణ కొరియా కోస్పి సూచీలు పుంజుకున్నాయి.

# ‘ధోనికి ఇప్పుడంత సీన్ లేదు.. ఒత్తిడిలోనూ నావి సరైన నిర్ణయాలే’



సన్‌రైజర్స్ హైదరాబాద్ స్టార్ హెన్రిచ్ క్లాసెన్ ఆసక్తికర విషయం వెల్లడించాడు. ఒత్తిడిలోనూ తాను సరైన నిర్ణయాలు తీసుకోవడం వెనుక ఓ కంటి డాక్టర్ ఉన్నారన్నాడు. ఐపీఎల్-2026లో సన్‌రైజర్స్ తరఫున నిలకడైన బ్యాటర్‌గా క్లాసెన్ కొనసాగుతున్నాడు.

**రెండు హాఫ్ సెంచరీలు**

గతంలో వికెట్ కీపర్‌గానూ సేవలు అందించిన క్లాసెన్‌కు.. ఇషాన్ కిషన్ (×ంష్ట్రుఅ ఖఅంష్ట్రుఅ) రాకతో ఈ బాధ్యతల నుంచి విముక్తి లభించింది. ఇక ఈసారి నాలుగు లేదంటే ఐదో స్థానంలోనే అతడు బ్యాటింగ్‌కు వస్తున్నాడు. ఇప్పటికి ఆడిన మూడు మ్యాచ్‌లలో వరుసగా 31, 52, 62 పరుగులు సాధించాడు. కాగా సౌతాఫ్రికాకు చెందిన క్లాసెన్ ఇప్పటికే అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలికిన సంగతి తెలిసిందే. అయినప్పటికీ తాను విజయవంతమైన, నిలకడైన ఆటగాడిగా కొనసాగడం వెనుక కంటి డాక్టర్ ఉన్నారని క్లాసెన్ తాజాగా వెల్లడించాడు. ఈ మేరకు స్పోర్ట్స్‌స్టార్ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ..

**ఒత్తిడిలో ఉన్నప్పటికీ సరైన నిర్ణయాలు**

“కేప్‌టౌన్‌లో షెరిల్లీ అనే పేరు గల కంటి డాక్టర్ సూచనలతో నన్ను నేను మెరుగుపరచుకునే ప్రయత్నం చేస్తున్నాను. అక్కడ మేము దీనిని జువవ+ఎఎ అని పిలుస్తాము. ఒత్తిడిలో ఉన్నప్పటికీ సరైన నిర్ణయాలు తీసుకోవడంలో ఇది ఉపయోగపడుతుంది. గత ఏడాది కాలంగా నాకు ఇది మంచి ఫలితాలను ఇస్తోంది. నిర్ణయాలు తీసుకునే సామర్థ్యం పెరిగింది. ఏ విషయంలోనైనా త్వరితగతిన స్పందించి నిర్ణయాలు తీసుకోగలుగుతున్నాను” అని హెన్రిచ్ క్లాసెన్ చెప్పుకొచ్చాడు. ఇదిలా ఉంటే.. ఈ సీజన్‌లో ఇప్పటి వరకు మూడు మ్యాచ్‌లు ఆడిన సన్‌రైజర్స్ ఒక్కటి మాత్రమే గెలిచింది. తదుపరి చెపాక్ వేదికగా చెన్నై సూపర్ కింగ్స్‌తో శనివారం తలపడనుంది. ఈ నేపథ్యంలో సీఎస్‌కే దిగ్గజం, గాయం వల్ల ఆరంభ మ్యాచ్‌లకు దూరమైన మహేంద్ర సింగ్ ధోని గురించి ప్రస్తావన రాగా..

**ధోనికి ఇప్పుడంత సీన్ లేదు**

“సాధారణంగా అతడు మైదానంలోకి వస్తున్నాడంటే ప్రేక్షకుల నుంచి స్పందన కారణంగా మనం చుట్టుపక్కల ఏం జరుగుతుందో వినలేము. అయితే, ఈసారి అతడు లేదు కాబట్టి ప్రేక్షకులు కాస్త నిశ్శబ్దంగానే ఉంటారు. అది మాకు కలిసి వస్తుంది. అయితే, కెప్టెన్‌గా ధోని గతేడాది కాస్తైనా ప్రభావం చూపినా ఆటగాడిగా మాత్రం పెద్దగా ఆకట్టుకో లేదు. కేవలం ఐదు నుంచి పది బంతులు మాత్రమే ఎదుర్కొ న్నాడు. కాబట్టి ఒకవేళ ఈసారి కూడా జట్టుతో ఉన్నా పెద్దగా ప్రభావం చూపకపోవచ్చు” అని క్లాసెన్ అభిప్రాయపడ్డాడు.

# స్పోర్ట్స్

## బుమ్రా వేసిన తొలి బంతినే .. సిక్సర్ కొట్టిన సూర్యవంశీ..



**గౌహతి:** రాజస్థాన్ రాయల్స్ బ్యాటర్ వైభవ్ సూర్యవంశీ తన పవర్ స్ట్రోక్స్‌తో సత్తా చాటాడు. ముంబై ఇండియన్స్‌తో జరిగిన ఐపీఎల్ మ్యాచ్‌లో బెంబేలెత్తించాడు. బుమ్రా వేసిన తొలి బంతినే అతను సిక్సర్‌గా కొట్టాడు. అనుకున్నట్లే యువ బ్యాటర్ వైభవ్ తన స్ట్రోక్ ప్లేతో ఆకట్టుకున్నాడు. గౌహతిలో జరిగిన మ్యాచ్‌లో 27 రన్స్ తేడాతో ముంబైపై ఆర్ఆర్ జట్టు గెలిచింది. సూర్యవంశీ కేవలం 14 బంతుల్లో 39 రన్స్ చేశాడు. దాంట్లో అయిదు సిక్సర్లు, ఓ ఫోర్ ఉన్నాయి. వర్షం వల్ల 11 ఓవర్లకు కుదిరించిన ఈ మ్యాచ్‌లో వైభవ్, జైస్వాల్ తొలి వికెట్‌కు 80 రన్స్ జోడించారు. ఫస్ట్ ఓవర్‌లో జైస్వాల్ 24 రన్స్ చేయగా, ఇక రెండో ఓవర్‌లో తొలి బంతినే సూర్యవంశీ సిక్సర్‌గా మలిచాడు. మేటి బౌలర్ బుమ్రా ఆ బంతిని 131 కిలోమీటర్ల వేగంతో వేశాడు. బుమ్రాను తొలిసారి ఎదుర్కొన్న వైభవ్ నిర్భయంగా ఆ షాట్ ఆడాడు. మిడిల్ అండ్ లెగ్ లెన్త్‌లో పడిన ఆ బంతిని అవలీలగా మిడాన్ మీదుగా సిక్సర్ కొట్టాడు. ఈ మ్యాచ్‌లో బుమ్రా బౌలింగ్‌లో సూర్యవంశీ రెండు సిక్సర్లు బాదడం గమనార్హం. ఇక బౌల్ట్, శార్దూల్ బౌలింగ్‌లో కూడా సిక్సర్లు దంచాడు. ఫస్ట్ బాల్‌నే సిక్సర్‌గా కొట్టిన తర్వాత బుమ్రా నవ్వుకుంటూ వెనుదిగిరిపోయాడు. ఇక ఆ ఓవర్‌లో నాలుగో బంతిని అతను బ్యాక్‌వర్డ్ లెగ్ స్క్వేర్ మీదుగా సిక్సర్ బాదాడు. బుమ్రా వేసిన తొలి బంతినే వైభవ్ సిక్సర్ కొట్టడం వల్ల తనపై వత్తిడి తగ్గినట్లు జైస్వాల్ పేర్కొన్నాడు. ఈ మ్యాచ్‌లో జైస్వాల్ 32 బంతుల్లో 77 రన్స్ చేసి నాటౌట్‌గా నిలిచాడు. అతని ఇన్నింగ్స్‌లో 10 ఫోర్లు, నాలుగు సిక్సర్లు ఉన్నాయి. 11 ఓవర్లలో ఆర్ఆర్ జట్టు 3 వికెట్ల నష్టానికి 150 రన్స్ చేయగా, ఆ లక్ష్య చేధనలో ముంబై జట్టు 9 వికెట్లు కోల్పోయి కేవలం 123 రన్స్ మాత్రమే చేసింది.

## పాకిస్తాన్ క్రికెటర్లకు సువర్ణావకాశం




నలుగురు పాకిస్తాన్ క్రికెటర్లు లక్కీ ఛాన్స్ కొట్టారు. త్వరలో ప్రారంభం? కానున్న ఇంగ్లండ్ దేశవాలీ సీజన్ కోసం వేర్వేరు జట్లకు ఎంపికయ్యారు. మొహమ్మద్ అబ్బాస్, సుఫియాన్ ముఖీమ్‌ను డెర్బీషైర్.. ఉసామా మిర్‌ను వార్సెస్టర్‌షైర్ జట్లు ఎంపిక చేసుకున్నాయి. మొహమ్మద్ నవాజ్ టీ20 బ్లాస్ట్ (జట్టు ఖరారు కాలేదు) ఆడేందుకు అనుమతి పొందాడు. వీరందరికీ పాకిస్తాన్ క్రికెట్ బోర్డు చీజలు జారీ చేసింది. వీరిలో నవాజ్, ఉసామా మిర్‌కు దీర్ఘకాలిక అనుమతి లభించగా.. సుఫియాన్ ముఖీమ్ జూన్ 7 వరకు మాత్రమే అనుమతి పొందాడు. మరో క్రికెటర్ అబ్బాస్‌కు సీజన్ మొత్తానికి అనుమతి లభించింది. స్పిన్ బౌలింగ్ ఆల్‌రౌండర్ అయిన మొహమ్మద్ నవాజ్, స్పిన్ బౌలర్ సుఫియాన్ ముఖీమ్ ు20 బ్లాస్ట్‌లో మాత్రమే ఆడనుండగా.. ఫాస్ట్ బౌలర్ మొహమ్మద్ అబ్బాస్ కౌంటీ ఛాంపియన్‌షిప్‌తో పాటు అన్ని ఫార్మాట్లలో ఆడతాడు. ఉసామా మిర్ విషయానికొస్తే.. ఈ వైవిధ్యభరితమైన స్పిన్ బౌలర్ అన్ని ఫార్మాట్లలో ఆడేందుకు అనుమతి పొందాడు. నవాజ్, ముఖీమ్, ఉసామా మిర్ ు20 బ్లాస్ట్‌లో ప్రతిభను చూపి, పాకిస్తాన్ టీ20 జట్టులోకి రీఎంట్రీ ఇవ్వాలని ఉవ్విళ్లూరుతున్నారు. జాతీయ జట్టులోకి తిరిగి వచ్చేందుకు వీరికి ఇది సువర్ణావకాశం.



## పెద్ద యాక్సిడెంట్.. ఇండస్ట్రీలో ఎవరూ పట్టించుకోలేదు.. హీరో ఆవేదన

టాలీవుడ్ హీరో శర్వానంద్ ఈ మధ్య చెప్పి మరీ హిట్ కొడుతున్నాడు. ఈ ఏడాది సంక్రాంతికి 'నారీ నారీ నడుమ మురారి' మూవీతో విజయం అందుకున్నాడు. ఇప్పుడు సమ్మర్‌లో 'బైకర్' చిత్రంతో ప్రేక్షకుల ముందుకు వచ్చాడు. ఈ చిత్రానికి ప్రేక్షకుల నుంచి మంచి స్పందన లభిస్తోంది. ఈ క్రమంలో ఓ ఇంటర్వ్యూలో శర్వానంద్ తన కెరీర్‌లో ఎదురైన చేదు అనుభవాన్ని పంచుకున్నాడు. శర్వానంద్ మాట్లాడుతూ.. నేనెప్పుడూ స్టార్‌డమ్‌ను దృష్టిలో పెట్టుకుని సినిమాలు చేయలేదు. కేవలం కథల్ని మాత్రమే నమ్ముకుంటూ ముందుకు వెళ్లాను. జాను మూవీ కోసం థాయ్‌లాండ్‌లో స్కైడైవింగ్ చేస్తూ పెద్ద ప్రమాదానికి గురయ్యాను. అది కేవలం సినిమా కోసమే చేశాను.. నేను ప్రాణాపాయ స్థితిలో ఉంటే ఇండస్ట్రీలో ఎవరూ స్పందించలేదు. అది చూసి బాధ పడ్డాను. అసలు నాకు ప్రమాదం జరిగిందని కూడా కొందరికి తెలియనే తెలియదు. అంటే నేను అంత తక్కువవాడినా? నేను సరిగా కష్టపడట్లేదా? నా పనైపోయిందా? అని చాలా ఫీలయ్యాను. బైకర్‌తో నేనేంటో నిరూపించుకోవాలనుకున్నాను, నిరూపించుకున్నాను అని శర్వానంద్ తెలిపాడు. ఇది విన్న అభిమానులు శర్వా మనసులో ఇంత బాధ ఉందా? అని కామెంట్లు చేస్తున్నారు.



## రాకా కేవలం సినిమా మాత్రమే కాదు.. అంతకు మించి: అట్లీ ట్వీట్ వైరల్

ఐకాన్ స్టార్ అభిమానులకు ఈ రోజు పండగే. బన్నీ బర్త్ డే సందర్భంగా అదిరిపోయే సర్‌ప్రైజ్ ఇచ్చారు డైరెక్టర్ అట్లీ. ఎక్కడా లీక్ కాకుండా అల్లు అర్జున్- అట్లీ కాంబోలో వస్తోన్న మూవీ టైటిల్ రివీల్ చేశారు. బన్నీ పుట్టినరోజున మూవీ టైటిల్ ప్రకటించారు. అంతేకాకుండా ఫస్ట్ లుక్ పోస్టర్ ఫ్యాన్స్‌ను విపరీతంగా ఆకట్టుకుంటోంది. తొలిసారి వీరిద్దరి కాంబినేషన్‌లో వస్తోన్న మూవీకి రాకా అనే ఇంట్రెస్టింగ్ టైటిల్ ఫిక్స్ చేశారు. ఈ సందర్భంగా డైరెక్టర్ అట్లీ.. హీరో అ?ల్లు అర్జున్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. హ్యాపీ బర్త్ డే అల్లు అర్జున్ సార్ అంటూ ట్విటర్‌లో రాసుకొచ్చారు. రాకా కేవలం సినిమా మాత్రమే కాదన్నారు. కొన్నేళ్లుగా నా వెంట మోసుకొస్తున్న భాగమన్నారు. 18 ఏళ్లుగా ఒకే ఒక్క ఆలోచనతో ఉన్నా.. ?అది ఎప్పటికీ మసకబారకుండా చూసుకున్నానని అట్లీ ట్వీట్ చేశారు. అది నన్ను పరీక్షించడమే కాకుండా తీర్చిదిద్దేలా చేసిందన్నారు. ప్రతి సందర్భంలోనూ నాకు తోడుగా నిలిచిందని రాసుకొచ్చారు. నిజం చెప్పాలంటే... ఇది కేవలం ఆరంభం మాత్రమేనని అట్లీ పోస్ట్ చేశారు.

## సినిమా పండగకు డేట్స్ ఫిక్స్.. 99, 100వ ఆస్కార్ వేడుకల షెడ్యూల్ విడుదల!




ప్రపంచవ్యాప్తంగా సినీ ప్రియులను ఎంతగానో ఆకట్టుకునే ఆస్కార్ అవార్డుల వేడుకలకు సంబంధించి అకాడమీ ఆఫ్ మోషన్ పిక్చర్ ఆర్ట్స్ అండ్ సైన్సెస్ కీలక ప్రకటన చేసింది. రాబోయే 99వ మరియు 100వ అకాడమీ అవార్డుల ప్రదానోత్సవ తేదీలను అధికారికంగా ఖరారు చేస్తూ షెడ్యూల్‌ను విడుదల చేసింది. దీని ప్రకారం, 99వ ఆస్కార్ వేడుకను 2027 మార్చి 14న, అలాగే ప్రతిష్టాత్మకమైన 100వ ఆస్కార్ వేడుకను 2028 మార్చి 5న నిర్వహించబోతున్నట్లు ప్రకటించింది. హాలీవుడ్‌లోని డాల్బీ థియేటర్ వేదికగా జరగనున్న ఈ రెండు వేడుకలు ఏబీసీ నెట్‌వర్క్ ద్వారా ప్రత్యక్ష ప్రసారం కానున్నాయి. అయితే, 2029 నుంచి ఆస్కార్ చరిత్రలో పెను మార్పులు సంభవించబోతున్నాయి. సుదీర్ఘ కాలంగా కొనసాగుతున్న డాల్బీ థియేటర్ వేదికను వదిలి, 2029 నుంచి లాస్ ఏంజిల్స్‌లోని పీకాక్ థియేటర్‌లో ఈ వేడుకలను నిర్వహించాలని అకాడమీ నిర్ణయించింది. అంతేకాకుండా దశాబ్దాల పాటు కొనసాగిన టీవీ బ్రాడ్‌కాస్టింగ్‌కు స్వస్తి పలుకుతూ, 2029 నుండి ఆస్కార్ వేడుకలను నేరుగా యూట్యూబ్‌లో ప్రపంచవ్యాప్తంగా ప్రసారం చేయబోతున్నారు. 2026-2027 అవార్డుల సీజన్‌కు సంబంధించి, 2026 ఏడాది పొడవునా విడుదలయ్యే సినిమాలు అవార్డులకు అర్హత పొందుతాయని, 2027 జనవరి 21న నామినేషన్లను ప్రకటిస్తామని అకాడమీ స్పష్టం చేసింది. గత ఏడాది ప్రేక్షకుల నుంచి వ్యూస్ తగ్గిన నేపథ్యంలో గ్లోబల్ రీచ్ పెంచుకోవడానికి డిజిటల్ ప్లాట్‌ఫారమ్ వైపు అడుగులు వేయడం సినీ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.

## నేను ఇండస్ట్రీలో ఉన్నానంటే ఆ హీరోనే కారణం.. తన వల్లే..

తెరపై అవకాశాలు సంపాదించడం అంత ఈజీ కాదు. ఒక్క ఛాన్స్ రావడానికి కొందరికి ఏళ్లకు యేళ్లు పడుతుంది. మరికొందరికి వెంటనే అవకాశం వచ్చినా దాన్ని సద్వినియోగం చేసుకుని ముందుకు వెళ్లడం కష్టంగా మారుతుంది. అందులోనూ బుల్లితెర నుంచి వెండితెరకు షిఫ్ట్ అయ్యే క్రమంలో ఎన్నో సవాళ్లు ఎదురవుతాయి. ఆ ఛాలెంజెస్‌ను దాటుకుని బుల్లితెర నటి అన్న ట్యాగ్ నుంచి స్టార్ హీరోయిన్ స్టేటస్ అందుకుంది మృణాల్ ఠాకూర్.

**సీరియల్ నుంచి సినిమాల్లోకి..**


2012లో ముజ్‌సే కుచ్ కేటి.. యే ఖామోషియాన్ సీరియల్‌లో నటించింది. తర్వాత అర్జున్, కుంకుమ భాగ్య సీరియల్‌లో యాక్ట్ చేసింది. ఆ తర్వాత మరాఠీలో ఒకే ఏడాది (2014) మూడు సినిమాలు చేసింది. అయినా మృణాల్ ఠాకూర్‌కు బ్రేక్ రాలేదు. మళ్లీ సినిమా చేయడానికి నాలుగేళ్లు పట్టింది. అయితే ఓ హీరోతో చేసిన యాడ్ వల్ల తన కెరీర్ మలుపు తిరిగిందంటోంది మరాఠీ బ్యూటీ.

**ఆ హీరో వల్లే..**

మృణాల్ ఠాకూర్ తెలుగులో సీతారామం, హాయ్ నాన్న సినిమాలతో స్టార్ హీరోయిన్‌గా మారిపోయింది. ప్రస్తుతం ఆమె ప్రధాన పాత్రలో నటించిన చిత్రం డెకాయిట్. ఈ మూవీ ప్రమోషన్స్‌లో భాగంగా ఓ ఇంటర్వ్యూలో మృణాల్ మాట్లాడుతూ.. హీరో రణ్‌వీర్ సింగ్ నా లక్కీ చార్మ్. నేను చిత్రపరిశ్రమలో ఉండటానికి ఆయనే కారణం. కెరీర్ తొలినాళ్లలో మోడల్‌గా ఆయనతో కలిసి ఓ హెయిర్‌బ్రాండ్ యాడ్‌లో నటించాను. ఆ వాణిజ్య ప్రకటన రిలీజైన తర్వాతే చాలామంది దర్శకనిర్మాతలు నన్ను గుర్తించడం మొదలుపెట్టారు. అందుకే ఈ సక్సెస్ క్రెడిట్ అంతా ఆయనే ఇస్తాను. ఆయన నాకెంతో సాయం చేశారు. తనెప్పుడూ సానుకూల దృక్పథంలో ఉంటాడు.

**సినిమా**

ధురంధర్ మూవీలో అయితే నాకు రణ్‌వీర్ కనిపించలేదు, హంజా మాత్రమే కనిపించాడు. అంత అద్భుతంగా నటించాడు. ఆయన ఇలాంటి బ్లాక్‌బస్టర్స్ మరెన్నో అందుకోవాలి అని చెప్పుకొచ్చింది. కాగా రణ్‌వీర్ సింగ్ ప్రధాన పాత్రలో నటించిన ధురంధర్ మూవీ గతేడాది డిసెంబర్‌లో విడుదలైంది. ఆదిత్య ధర్ దర్శకత్వం వహించిన ఈ చిత్రం బ్లాక్‌బస్టర్ అవగా.. ఈ ఏడాది మార్చి 19న దానికి సీక్వెల్ వచ్చింది. అదే ధురంధర్: ద రివేంజ్. రూ.1500 కోట్లకు పైగా వసూళ్లు రాబట్టిన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద దూసుకుపోతోంది.



## పెద్ది ఐటమ్ సాంగ్... యంగ్ హీరోయిన్‌కు ఛాన్స్!

రామ్ చరణ్ పెద్ది మూవీ కోసం మెగా ఫ్యాన్స్ ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. బుచ్చిబాబు సనా డైరెక్షన్‌లో వస్తోన్న ఈ మూవీని రూరల్ స్పోర్ట్స్ డ్రామాగా తెరకెక్కిస్తున్నారు. శ్రీకాకుళం బ్యాక్ డ్రాప్‌లో ఈ స్టోరీ ఉండనుంది. ఇటీవల రామ్ చరణ్ బర్త్ డే సందర్భంగా గ్లింప్స్ రిలీజ్ చేయగా అభిమానులను విపరీతంగా ఆకట్టుకుంది. రామ్ చరణ్ రెజ్లర్ లుక్ హైలెట్‌గా నిలిచింది. ఈ చిత్రంలో బాలీవుడ్ బ్యూటీ జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తోంది. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ చివరిదశకు చేరుకుంది. అన్ని అనుకున్నట్లు జరిగితే ఏప్రిల్ 30న పెద్ది థియేటర్లలో సందడి చేయనుంది. ఈ మూవీలో ఓ స్పెషల్ ఐటమ్ సాంగ్ కూడా ఉండనుంది. ఈ పాటకు ఇప్పటికే మృణాల్ ఠాకూర్‌ను సంప్రదించినట్లు తెలుస్తోంది. అయితే దీనిపై ఇప్పటివరకు ఎలాంటి అధికారిక ప్రకటన రాలేదు. తాజాగా టాలీవుడ్‌లో మరో యంగ్ హీరోయిన్ పేరు వినిపిస్తోంది. ఇటీవలే కపుల్ ఫ్రెండ్లీ మూవీలో హిట్ కొట్టిన మానస వారణాసిని ఎంపిక చేసేందుకు మొగ్గు చూపుతున్నారని టాక్. యంగ్ హీరోయిన్ అయితే ఈ పాట మరింత హైలెట్ అయ్యేలా ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తోంది. మరోవైపు ఈ సాంగ్ చేసేందుకు మృణాల్ ఠాకూర్ నో చెప్పినట్లు సమాచారం. ??అయితే మానస వారణాసి ఎంపికపై ఇంకా అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. అంతకుముందు మానస వారణాసి మహేశ్ బాబు మేనల్లుడు గల్లా జయదేవ్ హీరోగా నటించిన 'దేవకీ నందన వాసుదేవ' సినిమాతో హీరోయిన్‌గా ఎంట్రీ ఇచ్చింది.



Editor, Publisher & Owner by Reddy Shekar, 3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48 SS Printers, (m) mulugu, mulugu. RNI No. TELTEL/2021/86151, E Mail : teenmaardesk@gmail.com, Cell : 9966847463